నగరంలో పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-వరంగల్

హనుమకొండ జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ డిపా ర్మెంట్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జోనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మ యి ఆ ధ్వర్యంలో వివిధ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ బందంతో కలిసి ప ట్టణంలోని అరణ్య, జంగల్ తీమ్ రెస్టారెంట్ నందు రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం బూజు పట్టిన కూరగాయలను గుర్తించడంతో హెూటల్ యాజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ బస్టాండ్ సమీపంలోని శ్రేయ హెూటల్ నందు తనిఖీ చేయగా కృత్రిమ హాని కరమైన రంగులను చికెన్ కబాబ్స్ తదితర మాంసపు ఉత్పత్తుల కు, తదితర ఆహార పదార్థాలలో కలిపి, అపరిశుభ్ర వాతావరణం లో ఆహారం తయారు చేసి అమ్ముతు ప్రజల ఆరోగ్యా లతో చెలగాటమా డుతున్న సదరు హెూటల్ యాజ మాన్యంకు ఎఫ్ఎస్ఎస్ఏ చట్టానికి సంబంధించిన నోటీసులను జారీ చేసామని తెలిపారు. సుమారు 11 కేజీల రంగు కలిపిన, బూజుపట్టిన చికెన్, ప్రిపేర్ ఫిష్ టిక్క, అపరిశుభ్ర వాతావరణంలో నిలువ ఉంచి, బొద్దింకలతో కూడిన ఇడ్లీపిండి, బెల్లం, ధ్వంసం చేసి నోటీసులు అందజేశామన్నారు. హన్మకొండచౌరస్తాలోని అశోక హోటల్, కాకతీయ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను తనిఖీచేయగా హానికరమైన కృత్రిమ రంగులు కలిపిన ఆహారపదార్థాలను గుర్తించడంతో పాటు భారీగా రంగు డబ్బాలను, మళ్లీ మళ్లీ కాల్చిన 10 లీటర్ల మంచి నూనెను, నూడుల్స్ ప్యాకె ట్లను, 28 సోంపు ప్యాకెట్లను సీజ్ చేసి, శాంపుల్స్‌తీసి ప్రయోగశాలకు తరలించారు. నిలువ ఉంచిన చికెన్‌స్వాధీన పరుచుకుని, శాంపిల్ రిజల్ట్ ఆధారంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో హనుమకొండ, వరంగల్, మహబూబ్‌నగర్, నల్గొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు వేణుగోపాల్, కృష్ణమూర్తి, మనోజ్‌కుమార్, స్వాతి పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

వరంగల్

శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో చేయాల్సిన ఏర్పాట్లపై గురువారం కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేసి సమర్థ వంతంగా ఏర్పాట్లు చేయడా నికి ఆధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ప్రధాన ద్వారం వద్ద గల పోర్టికో వద్దజెండా ఆవిష్కరించు ప్రాంతంతోపాటు గాంధీ విగ్రహం ప్రాంతం లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ వేడుకలను అట్టహా సంగా నిర్వహించడానికి కార్యాలయ ఆవరణలో అన్నిఏర్పాట్లు చేయాలని వేడుకలు నిర్వహించే ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టా లని కుర్చీల ఏర్పాటుతో పాటు నీడ ఉండేలా టెంట్ ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నగరవ్యాప్తంగా ఉన్న కార్పొ రేటర్లందరు ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనే విధంగా ప్రత్యేకం గా ఆహ్వానిం చాలని ఈ సందర్భంగా కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ రమేష్, ఈఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జీఎంపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని ఎంజీఎం సమీపంలో వెటర్నిటీ డాక్టర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాలు గురువారంతో ముగిశాయి. ఈసందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సమావేశాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రతిపాదించగా కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. గొల్ల కురుమల అందరికీ గొర్ల పంపిణీకి బదులు నగదు బదిలీ అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. కుక్కలు, దొంగలతో పాటు వివిధ ప్రమాద వల్ల మరణించిన గొర్ల మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులందరికీ ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు.

గొర్రెలు మేకలకు సీజన్ వారీగా వస్తున్న రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని, జీవాల మేత కోసం తీసుకువచ్చిన 1016,559 జీవోలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గొర్రెలు మేకల ప్రైమరీ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. పైనిర్ణయాలను అమలు చేయాలని లేదంటే సంఘం ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని లింగయ్య హెచ్చరించారు. సమావేశంలో సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శాతబోయిన రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, పిండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల సభ వాయిదా



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ఎలాంటి తీర్మానాలు,అభివద్ధి కార్యక్రమాలు తదితర అంశాలను చర్చించకుండానే వాయిదా వేశారు. ఈ సభను మళ్ళీ జూన్ నెలలో ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. ఈ సమావేశం లో ఎంపీపీ కమల, వైస్ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,తహసీల్దార్ టి.వెంకట స్వామి,జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్, అధికారులు,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

లోకసభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుది ట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎటువంటి లోటుపాట్లకు తావీయరాదని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశిం చారు.జూన్ 4న నిర్వహించనున్న పార్ల మెంట్ ఎన్నికల కౌంటింగ్ నేపధ్యంలో గురువారం ఏను మాముల మార్కెట్ యార్డులో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీవాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ఓ శ్రీనివాస్‌లతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోనిఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పా ట్లను ఏనుమముల మార్కెట్ యార్డ్‌లో రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మూడంచెల భద్రతవ్యవస్థ, వాహనాల పార్కింగ్, మళ్లింపు, బారికేడింగ్, పారిశుద్ధ్యం, తాగునీరు, ఎన్నికల సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు భోజనం, నిరంతరా య విద్యుత్ సరఫరా, వైద్యం, మొబైల్ అంబులెన్స్ అందుబాటులో ఉంచడం, అగ్నిమాపక నివారణ పరికరాల, వాహనాల ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి పక్కద్బందీ నిర్వహణకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సం ఘం నిబంధనలను ఖచ్చి తంగా పాటిస్తూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్నివిధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది, వ్యక్తులను మాత్రమే అనుమతించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని. ఈవీఎంలను భద్రపర చిన స్ట్రాంగ్ రూమ్స్ వద్దనే కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే సంబంధిత రా జకీయ పార్టీల ఏజెంట్లకు కూడా గుర్తింపు కార్డు లను జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రవేశించే వారికి సెల్‌ఫోన్ అనుమతి ఉండదని, ముందుగానే సెల్‌ఫోన్ డిపాజిట్ చేసి రసీదు పొందాలని తెలిపారు. జూన్ 4 ఉదయం ఎనిమిది గంటలకు ఓట్లలెక్కింపు పక్రియ ప్రారంభమ వుతుందన్నారు. ప్రతి రౌండ్ కు లెక్కింపు వివరాలను డిస్‌ప్లే బోర్డు నందు ప్రదర్శించడంతో పాటు, ఎన్‌కోర్‌లో అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. లెక్కింపు పూర్తయిన అనంతరం ఈవీఎం లను తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీల్ వేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతి నిధులు, ప్రజలు ఓట్ల లెక్కింపు సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.

అనంతరం ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహించనున్న వరంగల్ మెంట్ నియోజకవర్గ పరిధిలోని 7అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పి ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ఓ శ్రీనివాస్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారదర్శకతతో కూడిన ఏర్పాట్ల విషయంలో ఖచ్చితత్వం పాటించే విధానంలో చేపట్టవల సిన వా టిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ప్రభుత్వ లోగోలో మార్పులపై నిరసనలు

- బీఆర్ఎస్ నేతలపై కేసులు ... భారీ నిరసనకు స్కెచ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ప్రభుత్వ లోగోను రూపొందిస్తున్న క్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన లోగోలో వున్న కాకతీయ కళాతోరణాన్ని తొలగించడం పట్ల బిఆర్ఎస్ నిరసనకార్యక్రమాలను ప్రారంభించింది. ఎన్నికల కోడ్ ముగియకముందే నిరసనలకు దిగిన బిఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేయడం గమనార్హం. బిఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపిలపై కేసులు నమోదయ్యాయి. ఇదిలావుంటే ప్రభుత్వ లోగోలో కాకతీయ కళాతోరణాన్ని తొలగించడాన్ని రాజకీయ అంశంగా మార్చి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని రూపొందించడానికి బిఆర్ఎస్ సన్నద్ధమవుతుంది. ఈ భారీ నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్‌రావులను తీసుకురావడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఏదేమైనా ప్రభుత్వ లోగోలో కాకతీయ కళాతోరణాన్ని తొలగించే విషయంలో స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ వైఖరిని బహిర్గతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బిఆర్ఎస్ నిరసనలకు కాంగ్రెస్ ఎలా కౌంటర్ ఇవ్వనుందన్న విషయంలో సస్పెన్స్ నెలకొంది. ఈ పరిణామాలు వరంగల్ కేంద్రంగా రాజకీయాలను మరింత వేడెక్కించనున్నాయి.

కాకతీయ కళాతోరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లోగో నుండి తొలగించడంపై బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ మేరకు ఖిలావరంగల్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలుత సీఎం కేసీఆర్ హయాంలో రూపొందించిన ప్రభుత్వ లోగోలో కాకతీయ కళాతోరణాన్ని చేర్చిన విషయం విదితమే. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా, ప్రభుత్వ లోగోలో రాజరికపు ఆనవాళ్లను తొలగించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి పలు సవరణలు చేపట్టారు. ఈ క్రమంలో కాకతీయ కళాతోరణాన్ని తొలగించడాన్ని నిరసిస్తూ వరంగల్‌లో బిఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్ల లేకుండా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే ప్రభుత్వ లోగోలో కాకతీయుల కళాతోరణాన్ని తొలగించడంగా బిఆర్ఎస్ నేతలు అభివర్ణిస్తున్నారు.

బీఆర్ఎస్ నేతల ఆందోళన

ప్రభుత్వ లోగోలో కాకతీయ కళాతోరణాన్ని తొలగించే ప్రయత్నం చేయడం పట్ల బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఖిలా వరంగల్ వేదికగా నిరసనకుద దిగారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, మాజీ ఎంపి వినోద్‌కుమార్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, బోగి సురేశ్ తదితరులపై మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రంలో జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల కోడ్ వున్న విషయం విదితమే. ఈ క్రమంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుంది. బిఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడంతో మిల్స్ కాలనీ పోలీసులు బిఆర్ఎస్ నేతలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని కేసు నమోదు చేశారు.

కౌంటర్‌కు కాంగ్రెస్ సమాయత్తం..

ప్రభుత్వ లోగోలో కాకతీయుల కళాతోరణాన్ని తొలగించడాన్ని బిఆర్ఎస్ రాజకీయ అస్త్రంగా మలుచుకుంటున్న నేపథ్యంలో ఆ పార్టీకి కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సమాయత్తమవుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ లోగోలో రాజరికపు ఆనవాళ్ల వుండొద్దన్న ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ లోగోను రూపొందిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో కాకతీయుల కళాతోరణం రాజరికపు చిహ్నంగానే సీఎం రేవంత్ భావిస్తున్నట్లు స్పష్టమవుతుందని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అందుకే కాకతీయుల కళాతోరణాన్ని ప్రభుత్వ లోగో నుండి తొలగిస్తున్నారని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.

భారీ నిరసనకు పక్కా స్కెచ్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ లోగోను మార్చడాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించింది. సీఎం రేవంత్‌రెడ్డి తన నిర్ణయాన్ని ప్రకటించేంత వరకు నిరసన కార్యక్రమాలను కొనసాగించాలని కూడా బిఆర్ఎస్ భావిస్తుంది. ఈ క్రమంలో వరంగల్ వేదికగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఆహ్వానించి మరీ భారీ నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో మరోమారు వరంగల్ రాజకీయాలు వేడెక్కనున్నాయి.

బీఆర్ఎస్ నేతలపై కోడ్ ఉల్లంఘన కేసు నమోదు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌లో బీఆర్ఎస్ నేతలపై కోడ్ ఉల్లంఘన కేసు నమోదైందని పోలీసులు తెలిపారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని, ధాస్యం వినయ్, ఎమ్మెల్సీ బస్వరాజు సార య్య, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఏనుగు రాకేష్ రెడ్డి, పలు వురు కార్పొరేటర్లు, నాయకులపై గురువారం కేసు నమోదైంది. ఖిలావరంగల్‌లో కాకతీయ కళా తోర ణం దగ్గర.. బీఆర్ఎస్ నేతలు నిరసన తెలి పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ధర్నా చేశారంటూ వారిపై మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



నవతెలంగాణ-పర్వతగిరి

వాన కాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని షాపుల యజమానులకు ఎస్సై జి.వెంకన్ననాయక్ హెచ్చరించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్, విత్తన షాపులను వ్యవసాయ అధికారి ప్రశాంతకుమార్‌తో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించి,రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులివ్వాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఆరుకాలం కష్టించి పనిచేసే కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులను ప్రభుత్వం జారీ చేసి పంట పెట్టుబడి సాయంతో పాటు పంట రుణాలు ఇప్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం కౌలు రైతు సంఘం మం డల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని కోరారు. కౌలు రైతుల ఎడల గత బీఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడానికి నిరాకరించి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. కౌలు రైతులు సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జూన్ 11న మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బానోతు మోహన్, మాదాసి యాకోబు, జంగా మల్లికార్జున్, కొల్లూరు రవి, కొల్లూరి సమ్మయ్య, గడ్డం మల్లయ్య, పిడుగు కుమార్, బండి సారయ్య, గోపరాజు సంపత్, బానోతు కస్నా, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై గురువారం జరిగింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జల్లి గ్రామానికి చెందిన బోడ మోహన్ రోజువారి పనుల నిమిత్తం పనులను ముగించుకుని సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తుండగా, ఈ క్రమంలో గూడూరు మండలానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు మొగ్గంపురం జయముకి ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో మోహన్ తలకు తీవ్ర గాయాలు కాగా, సమాచారం అందిన వెంటనే చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్ సంఘటన చేరుకొని అంబులెన్స్ లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుల వివరాల ప్రకారం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

కార్మిక వర్గం హక్కులను కాపాడేదే సీఐటీయూ





- వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి
- ఘనంగా సీఐటీయూ 54వ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్మిక వర్గం హక్కులు, ప్రయోజనాలను కాపాడటంలో సీఐటీయూ ముందుంటుందని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. గురువారం కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సిఐటియు 54వ ఆవిర్భావ వేడుకలకు రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భావం నుండి గత 54ఏళ్లుగా ఐక్యత పోరాటం అనే నినాదాన్ని ఆచరణలో పెట్టడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దేశంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం ప్రారంభంలో సిఐటియు ఒంటరి అయినప్పటికీ కార్మికవర్గ హక్కులను కాపాడటం, ఐక్య ఉద్యమా లను అభివృద్ధి చేయడం, కార్మికుల హక్కులను వేత నాలను ప్రయోజనాలను పని పరిస్థితులను మెరుగుపరచ డంలో ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. సిఐటియు ఆవిర్భావం నుండి దోపిడీ వర్గాల నుండి సమా జాన్ని పూర్తిగా విముక్తి చేయడం కోసం పనిచేస్తుం దన్నారు. ఉత్పత్తి పంపిణీ వినిమయానికి సంబంధించిన అన్నింటినీ సమాజపరం చేయడం ద్వారా సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించవచ్చని తద్వారా కార్మిక వర్గం దోపిడి అంతమవుతుందని సిఐటియు విశ్వసిస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గున్నాల ప్రభాకర్, ఎండి సాజియా, మద్దూరు రవీందర్, మహబూబ్, మార్గం కిరణ్, గోపాల్, సదానందం, మల్లేశం, మురళి, రాజ్ కుమార్, ఇస్మాయిల్, లక్ష్మీ, జుబేదా,భాగ్య, యాదగిరి, ఖాజా పాల్గొన్నారు.

పర్వతగిరి : కార్మికుల జీవితాలకు భద్రత కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం 54వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఒగ్గు యాకయ్య , ప సునూరి మహేందర్ చెదల వెంకన్న వెంకట సాయిలు, ఎల్లయ్య, కొమరమ్మ, ఒగ్గు సుగుణమ్మ సముద్రాల మైసయ్య, కడియం యాక రాములు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ పాలకవర్గాలను ఎదిరించేందుకు విప్లవ ప్రజా ఉద్యమాలే మార్గం



నవతెలంగాణ-నర్సంపేట

దోపిడి పాలకవర్గాల ఎన్‌కౌంటర్‌ల హత్యాకాండను ఎదురించేందుకు విశాల విప్లవ ప్రజా ఉద్యమాలే మార్గమని ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలగంటి రాజేందర్ అధ్యక్షతన కాచినపెల్లి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. అమరవీరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ముఖ్య అతిథిగా ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ 1991 మే 39న పార్టీ దళనాయకులు కోటన్న విప్లవ ప్రజా సంఘాల నాయకులు సుసేన చింతలక్ష్మీ, నంబూరి సీతారామయ్య, పరశురాములులను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్‌కౌంటర్ పేరిట కాల్చి చంపిందన్నారు. పీడిత ప్రజల సమస్యలు పరిష్కరించలేని దోపిడి ప్రభుత్వాలు పోరాడుతున్న విప్లకారులను చంపడమే పనిగా దేశవ్యాప్తంగా నరమేధాన్ని సాగిస్తుందని విమర్శించారు. కాచినపెల్లి అమర వీరులు అందించిన మార్గంలో నూతన ప్రజాస్వామ్య విప్లవం సాధించడం కోసం విప్లవ కారులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర జిల్లా నాయకులు బండి కోటేశ్వరావు, రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, సూర్యం, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, బోగి సారంగపాణి, పూలక్క, బన్న నర్సింగం, హరిబాబు, వీరన్న, కృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ ఆదేశాలను విధిగా అమలు చేయాలి : కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలతో పాటు ఆదేశాలను తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం పరకాల మండలంలోని కామారెడ్డి పల్లె గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాలగా రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ పాఠశాలను పట్టణంలోని ఉర్దూ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సకాలంలో పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో పాఠశాలల ప్రారంభంలోపే ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చొరవ చూపాలని అన్నారు .ముఖ్యంగా పాఠశాలలో తాగునీటి వసతి తో పాటు మూత్రశాలలు లైబ్రరీ పార్కులను ఏర్పాటు చేయాలన్నారు విధుల పట్ల అంకితభావంతో పనిచేయని వారిపై తగిన చర్యలు తీసుకోబడునని అన్నారు.



అధికారులు జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను దష్టికి తీసుకురాగా వాటిని వెంటనే అమలు అయ్యేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి

ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్యాణ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేని పాఠశాలలను గుర్తించి వెంటనే మరమ్మత్తు చేసేలా చొరవ చూపాలని తెలపడంతో పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని ఉన్నాయో ఆ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ఏవి అవసరం అవుతాయో ఒక జాబితాను తయారు చేసే వెంటనే అమలుపరిచేలా చూడాలని చిన్న చిన్న సమస్యలు, పునరాగం కాకుండా ముందస్తుగా ఆ పనులను పూర్తి పాఠశాలల ప్రారంభం నాటికి సకాలంలో పనులను పూర్తి చేసి బడులు ప్రారంభించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమాదేవి, తాసిల్దార్ భాస్కర్ పెద్ది ఆంజనేయులు, ఇతర శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విత్తన ఎరువుల షాపుల ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణంలోని విత్తన ఎరువుల షాపులను వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులకు అందుబాటులో ఉండే పత్తి విత్తనాలను ఎలాంటి అవకతకులు జరగకుండా ఎమ్మార్పీ ధరలకే అమ్మేలా చూడాలని, రైతులకు సమస్యలను తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి షాపు నిర్వాహకులు విత్తన ఎరువుల షాపులను అమ్మకాల రిజిస్టర్ ను స్టాక్ రిజిష్టర్‌ను విధిగా పాటించాలన్నారు. కల్తీ కల్తీ విత్తనాలను అమ్మినట్లయితే ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు కావాల్సిన పత్తి విత్తనాలను అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అను నిత్యం షాపుల తనిఖీ చేస్తూ అక్రమవిత్తన క్రయవిక్ర జరగకుండా చూడాలన్నారు ప్రభుత్వం రైతులకు విత్తనాలు అందుబాటులోఉన్నాయని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి విత్తనం రైతు సక్రమంగా పండిస్తే దిగుబడి వచ్చేలా ఉంటుందన్నారు. నమ్మి మోసపోద్దాన్ని రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు రవీందర్ సింగ్ ,డివిజన్ మండల వ్యవసాయ శాఖ అధికారులు రవీందర్ ,శ్రీనివాస తో పాటు స్థానిక తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కళా తోరణం రాచరికం చిహ్నం కాదు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర చిహ్నం నుండి తొలగిస్తే విద్యార్థులుగా మా పెన్నులతో పరీక్షలు మీ ప్రభుత్వ పతనాన్ని రాస్తాం అని బిబీఆర్ఎస్వీ నాయకుడు పిన్నింటి విజయ్ కుమార్అన్నారు. గురువారంహరిత కాకతీయ హోటల్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలనలో మార్పు కావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో కాకుండా రాష్ట్ర చిహ్నం, గేయం, తెలంగాణ తల్లి విగ్రహం మార్చడంలో తమ మార్పును చూపిస్తుండడంతో సమస్త తెలంగాణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు మేధావులు, చరిత్రకారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై స్వేరో స్టూడెంట్ యూనియన్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హసన్‌పర్తి మండల యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగంధర్ అన్నారు. హన్మకొండ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యుగంధర్ మాట్లాడారు. బహుజన నినాదంతో సబ్బండ వర్గాలను మోసం చేసి దొర కాళ్ల దగ్గర బంచనిగిరి చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో పేరుతో బహుజనలను మోసం చేశారని ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవిలో ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలు బయటపడతాయి. అనే భయంతో ముందస్తుగా పదవికి రాజీనామా చేసి రాజకీయాలకు వచ్చారని ఆరోపించారు. తన రాజకీయ స్వార్థం బహుజన సమాజాన్ని వాడుకున్నది నిజంకాదా అని ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంఘనబోయిన రామకష్ణ, ములకలపల్లి రవికుమార్, బండి సాంబరాజు, సంగనబోయిన వినోద్, జట్టి సుప్రవీణ్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దర్గా ఏర్పాట్లను పరిశీలించిన పోలీసులు

నవతెలంగాణ-దామెర



మండలంలోని ఓగ్లాపూర్ వద్దగల సైలెన్ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు నేటి నుండి జూన్2 వరకు జరగనున్న నేపథ్యంలో 163 జాతీయ రహదారిపై ట్రాఫిక్ కి ఇబ్బందులు కలగకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశాలు ఉన్నందువలన పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ సైలెన్ బాబా దర్గాను సందర్శించి బందోబస్తు ఏర్పాట్ల గురించి దర్గా పీఠాధిపతి అయిన సైలెన్ బాబా, ఇంచార్జ్ షేక్ మొయినుద్దీన్ తో ఏర్పాట్ల గురించి పరిశీలించారు.

కనుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర కనుల పండుగగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో, హనుమాన్ చిత్రపటాన్ని ఉంచి హనుమాన్ నామస్మరణ చేస్తూ, డీజే చప్పులతో గ్రామంలో కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల హవా

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఈ నెల 25, 26వ తేదీలలో గోవా ఓల్డ్ బైక్ అంచర్ రిసార్ట్‌లో జరిగిన 6వ ఆల్ఇండియా కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్ పోటీలలో అనంతసా గర్‌కు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభకనబర్చి పతకాలు సాధించినట్లు బ్లాక్ బెల్ట్ 6వ డాన్, తెలంగాణ రిఫరీ కమిషన్ చైర్మెన్, కోచ్ షి హాన్ పాలకుర్తి పాపయ్య తెలిపారు. హన్మకొండ జిల్లా నుంచి షితోర్యు కరాటే అకాడమీ కిడ్స్ 6 సంవత్సరాల విభాగం కటా, కుమెటిలలో నిషత్ పాతిమ్మ గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. బ్లాక్ బెల్ట్ కటా 15 సంవత్సరాల విభాగంలో బండ ఆదిత్యరెడ్డి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. 12 సంవత్సరాల విభాగంలో బండ వివన్స్ కటాలో గోల్డ్‌మెడల్, కుమిటిలో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. 10 సంవత్సరాల విభాగం కటాలో షైన్ అయాన్ సిల్వర్ మెడల్, కుమిటిలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. కటాలో రాపర్తి రాంచరణ్ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వెల్లడించారు.

ఈ పోటీలకు ఇండియా అథ్లెటిక్ కోచ్ జయదేవ్ శర్మ గెలుపొందిన కరాటే క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ









- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- ఘనంగా సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సెంటర్ ఆఫ్ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు సిఐటియు జెండాను జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ గురువారం ఎగురవేశారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ సీఐటీయూ ఆవిర్భావం నుండి నేటి వరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతరం సీఐటీయు పోరాటాలు చేసి విజయాలు సాధించిందని ఐక్యతా పోరాటం నినాదంతో ఉద్యోగ కార్మికుల్ని ఐక్యం చేస్తూ కార్మిక సంఘాల మధ్యల గరిష్ఠ ఐక్యతకోసం సిఐటియు కృషిచేస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానాన్ని తీసుకొని వచ్చి తక్కువ వేతనాలతో పని చేయిస్తుందని, పని భద్రత లేకుండా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు లేకుండా కార్మిక చట్టాలను మార్చి శ్రమ దోపిడీ చేస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలకు నిరసనగా రాబోవు కాలంలో సమరశీల పోరాటాలకు కార్మిక సంఘాలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు 1970 మే 30న ఐక్యత -పోరాటం నినాదంతో సీఐటీయూ ఏర్పాటు జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యం ప్రైవేట్ చేయటం వలన కార్మిక వర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తుల కొరకు ఆ చట్టాలను నిర్వీర్యంచేసిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ చేయటం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వము దెబ్బతీస్తుందని అన్నారు. పెరుగుతున్న ధ రలకు అనుగుణంగా కనీస వేతనచట్టాన్ని సవరించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, కాకతీయ యూనివర్సిటీ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట రాంచందర్, దేశిని రవికుమార్, ఆఫీస్ బేరర్స్ పల్లం రాజు, సంఘాల రాజు, రాజేందర్ మెట్టు సందీప్, శోభ, కృష్ణ లతో పాటు ఉద్యోగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో...

గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో భీమారం 55వ మున్సిపల్ డివిజన్లో సిఐటియు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కార్మికుల ఐక్య సాధన పోరాట ఫలితంగానే నేడు సిఐటియు 54వ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. ప్రతి కార్మికుడు హక్కులను సాధించుకునే వరకు పోరాడాలి, కార్మికుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి, ప్రతి కార్మికుడికి ప్రభుత్వం 120 గజాల స్థలం ఇవ్వాలి ఆ స్థలంలో డబుల్ బెడ్ రూం కట్టించాలి.కార్మికులకు పని గంటలు తగ్గించాలి వేతనాలు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

48వ డివిజన్‌లో

ఎన్జీవోస్ కాలనీ : సిఐటియు 54 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాజీపేట దర్గా 48 డివిజన్లో ఉదయం జరిగిన కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య హాజరై సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కూస రాజేష్, ప్రకాష్, సువర్ణ, జవాన్ సుధాకర్ రెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

50వ డివిజన్ లో

సుబేదారి : హనుమకొండలోని 50వ మున్సిపల్ డివిజన్లో 54వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనం గా నిర్వహించా రు. సిఐటియు జిల్లా అధ్య క్షులు టి.ఉప్పలయ్యపాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మునిసిపల్ మహిళా కార్మికు రాలు పార్వతి జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మికులు కార్మిక సమస్యలపై సంఘటితంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు వ్యాస బాబు, జిల్లా కమిటీ సభ్యులు జవాను కష్ణ కుమార్, కూస రాజేష్, రామస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే సీఐటీయూ లక్ష్యం

హసన్‌పర్తి : కార్మికుల సంక్షేమమే సీఐటీయూ లక్ష్యమని సీఐటీయూ మండల కార్యదర్శి పుల్ల అశోక్ అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాత పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు వత్తాసు పలుకుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కార్మికులు శ్రమ దోపిడికి గురికాకుండా కార్మికులకు అనుకూలమైన చట్టాలను రూపొందించి వారి సంక్షేమానికి కృషి చేసే వరకు సీఐటీయూ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

గ్రేటర్ కార్పోరేషన్ పరిధిలో....

సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పెగడపల్లి రింగ్ రోడ్డు భూపోరాట కేంద్రంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల రవి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే పబ్లిక్ గార్డెన్ లేబర్ అడ్డాలో అడ్డా కార్యదర్శి రాచమల్ల వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నారాయణ, రాజేష్, బట్టు రాజు, కార్మికులు, బిల్డింగ్ వ ర్కర్స్ యూనియన్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కాకతీయ కళా తోరణాన్ని తొలగిస్తే ద్రోహులుగా మిగులుతారు

మాజీ చీఫ్ విఫ్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకోని వ్యక్తి చరిత్రపై అవగాహన లేని వ్యక్తి చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నాడు. గురువారంహనుమకొండ హరిత కాకతీయ హెూటల్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను రూపు మాపాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలి చరిత్ర గుర్తులను తొలగిస్తుంటే వరంగల్ జిల్లా మంత్రులు వ్యతిరేకించపోవడం సిగ్గుచేటుకాకతీయులు ప్రజల అవసరాలను దష్టిలో పెట్టుకొనిఅనేక కార్యక్రమాలు చేశారు. ప్రజా వ్యతిరేక పనులు చేయలేదుటెంపుల్స్, ట్యాంక్స్, టౌన్స్ విధానంతో కాకతీయులు పాలన అందించారు.ఈ లోగో ఉంటే కేసీఆర్ ప్రజల మదిలో ఉంటారని పిచ్చి ఆలోచనతో.. లోగో తీసేస్తే కేసీఆర్ ను దూరం చేయొచ్చనే ఆలోచనతో ఉన్నట్లు భావిస్తున్నాం.కాకతీయ కళా తోరణాన్ని తీసేస్తే చరిత్రను తీసేసిన ద్రోహులుగా మిగిలిపోతారు.కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నప్పుడు మేమంతా వ్యతిరేకించాం.రేవంత్ రెడ్డి చరిత్రకారులతో చర్చిస్తాం సబ్ కమిటీ వేస్తాం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాకతీయ కళా తోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగిస్తే మరోసారి దశల వారీగా ఉద్యమం చేస్తాం. జిల్లా మంత్రులకు అడుగడుగునా నిరసన తెలియజేస్తాంనిజమైన కాంగ్రెస్ వాదులు రేవంత్ నిర్ణయాన్ని వ్యతిరేకించాలి తుగ్లక్ పాలనను ప్రజలు తిప్పి కొట్టాలి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు ఇక్కడ ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రిగా తెలియజేయాలి శుక్రవారం ఉదయం 11 గంటలకు కాళోజీ సెంటర్ లో నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



స్పార్క్ అకాడమి ద్వారా ఎంసెట్, జేఈఈ, నీట్ శిక్షణ

- హనుమకొండలో జూన్ 1న ఉచిత సెమినార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

స్పార్క్ అకాడమీ వారు తెలంగాణ విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పిస్తున్నట్లు స్పార్క్ అకాడమీ డైరెక్టర్ జి.యసస్వి సంతోష్ తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లా కేంద్రంలో జూన్ 1వ తేదీన ఎంసెట్, జేఈఈ, నీట్ శిక్షణ కోసం విద్యార్థులకు ఉచితసెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో సమీపంలోని పట్టణంలో 8,9,10వ తరగతితో పాటు ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉచితంగా సెమినార్ ఉంటుందని తెలిపారు. ఎంసెట్, జేఈఈ, నీట్ కోసం సిద్ధమవుతున్న విద్యార్థులతో పాటు 2024కి హాజరవుతున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ దశలు, ఏ కళాశాలల్లో చేరాలి, చేరడానికి ఉత్తమమైన బ్రాంచీలతో పాటు ప్రిపరేషన్, కోచింగ్ ప్లాన్‌లో అవసరమైతే సహాయం చేయడం జరుగుతుందన్నారు. జూన్ 1వ తేదీన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హోటల్ శ్రేయ, వరంగల్ రెస్టారెంట్‌లు, విందులు, కొత్త బస్టాండు రోడ్డు, కళ్యాణ లక్ష్మీ షాపింగ్ మాల్ సమీపంలో ఈ సెమినార్‌ని డైరెక్టర్లు యశస్వి సంతోష్, కేసరి కోటంరాజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా 30 మందికి మాత్రమే పరిమితమైన ఉచిత ఈవెంట్ నమోదు చేసుకోవడానికి 91333 80172 నెంబర్‌కి కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు తెలిపారు.

రైతు బతికితేనే రాజ్యం సుభిక్షం : రాజేష్‌గౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



సమాజంలో పది మందికి అన్నం పెట్టే రైతు బతికితేనే రా జ్యం సుభిక్షంగా ఉంటుందని పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్‌గౌడ్ అన్నారు. మండలం లోని వంగపహాడ్ పీఏసీఎస్ కార్యాలయంలో మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.1 లక్ష రైతు బీమా చెక్కును చైర్మెన్ రాజేష్‌గౌడ్ చేతుల మీదుగా రైతు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతు కన్నెబోయిన సాంబయ్య ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా ఇఫ్కో ఫెర్టిలైజర్ ఢిల్లీ వారు రైతు బీమా పథకం కింద మంజూరి చేసిన ప్రమాద బీమా చెక్కును అతని భార్యకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ జూలూరి రాజుకుమార్, డైరెక్టర్ తెట్టె గణేష్, సీఈఓ రాజిరెడ్డి, పరమేష్, స్వాములు పాల్గొన్నారు.

గ్రూప్-1కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలలో జూన్ 9న నిర్వహించే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతతో పాటు పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాలన్నారు. పరీక్ష పూర్తయ్యేంత వరకూ నిరంతర నిఘా తప్పనిసరి అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థుల కోసం పరీక్ష కేంద్రాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశం లో సెంట్రల్ జోన్ డిసీపీ ఎం. ఎ.భారీ , హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ , ఆర్టీసీ డీఎం ధరం సింగ్, అన్ని పరీక్ష కేంద్రాల అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విశ్రాంత బిషప్ తుమ్మ బాల అస్తమయం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్ మేత్రాసనానికి చెందిన రెండవ పీఠాధిపతులు హైదరాబాద్ అగ్ర పీఠం విశ్రాంతఆర్చ్ బిషప్ ఏపీ, తెలంగాణ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ రెవరెండ్ తు మ్మ బాల మేత్రాసులు గురువారం ఉదయం10:25 లకు మరణించారు. మేత్రాసనం తరపున శుక్రవారం ఫాతిమా కేథడ్రల్ దేవాలయంలో దివ్యబలి పూజ సమర్పించనున్నారు.

ఐఆర్డిఏ స్వచ్ఛంద సేవా సంస్థ కృషి గొప్పది

- మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



గొప్ప సామాజిక బాధ్యతతో పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న ఐఆర్‌డిఎ స్వచ్ఛంధ సేవా సంస్థ కృషి గొప్పదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఐఆర్ డిఎ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి 'ప్రకృతిమిత్ర' లోగోను గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి సురేఖ ఆవిష్కరించారు. గిన్నీస్ బుక్‌రికార్డు లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 450 టన్నుల వేస్ట్ పేపర్ ను సేకరించి, రీసైకిల్ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్కులను అందించాలనే లక్ష్యంతో ఐఆర్ డిఎ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమైనదని మంత్రి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ సంస్థ ఆధ్వర్యంలో 2025 జూన్ 5 నాటికి లక్షమొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కాబోతున్న ప్రతి ఒక్కరికి మంత్రి సురేఖ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌డిఎ సంస్థ అధ్యక్షులు పి.వినయ్‌కుమార్, ఎం.సురేష్, మట్టా వికాస్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-కమలాపూర్



అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నీ త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. మండ లంలోని గోపాలపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలోనూ పంచాయతీ కార్యదర్శులు వివోల సహకారంతో పాఠశాల భవనంపై పడుతున్న వర్షపు నీరు వధాగా పోకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రక్రియలో భాగంగా ప్రతి పాఠశాలలో ఉపాధి హామీ నిధుల కింద రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ను నిర్మించాలని సూచించారు. ఈ పనులన్నింటినీ జూన్ 5వ తేదీ లోపల పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

స్వయంకృషి వృద్ధాశ్రమంలో ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో గురువారం ములుగు రోడ్ దగ్గర ఉన్న స్వయం కృషి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సంచార వాహన వైద్యసేవల ఉచిత ఆరోగ్య శిబిరంఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి. శ్రీని వాస రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు బిళ్ళ రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60ఏళ్ల పైబడిన వయో వద్దులకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు ద్వారా బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు జె.కిషన్ రావు, మదన్ మోహన్‌రావు, బాబురావు, సాంబయ్య, స్వయంకషి ప్రెసిడెంట్ శుభ, భాగ్యమ్మ అనిత, సుగుణ రాధా, అనూష, ప్రవిత, రమ, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, సాగర్, అనిల్, కె. రమేష్, రాజు మరియు వద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులు వెంటనే రిపోర్ట్ చేయాలి

వేలేరు : తెలంగాణ బాలుర గురుకుల కళాశాల ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ రెండవ లిస్టులో సీటు వచ్చిన విద్యార్థులు. వెంటనే జూన్ 1 లోపు రిపోర్ట్ చేయాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.అజయ్‌కుమార్ కోరారు .ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పలిమెల

జన హృదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు 55 వ జన్మ దిన వేడుకలు జయశంకర్-భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం బూరుగూడెంలో ఎంపీపీ కురుసం బుచ్చక్క ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బుచ్చక్క మాట్లాడుతూ మంథని నియోజకవర్గం అభివృద్ధి కి అహ ర్నిశలు శ్రీధర్ బాబు పాటుపడతారని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు జీరో కరెంట్ బిల్లు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా వెన్నుదన్నుగా ఉంటామని తెలిపారు. శ్రీధర్ బాబు సహకారం వల్లనే పలిమెల మండల అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో పలిమెల మండలంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మరోసారి జెండా ఎగరవే యబోతున్నదని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ లీడర్లు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

'ఝాన్సీ రెడ్డి' ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి గురువారం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఐదేళ్ల కాలంలో పాలకుర్తి నియోజకవర్గంతోపాటు కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామాలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక రాజ్య స్థాపన కోసం సీఐటీయూ పోరాటం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు



నవతెలంగాణ- జనగామ

కార్మిక రాజ్య స్థాపన కోసం సీఐటీయూ అలుపెరుగని పోరాటం నిర్వహిస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంచు విజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాపర్తి రాజు పాల్గొని మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా సీఐటీయూ సమరశీల కార్మిక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దోపిడీ యాజమాన్యాలను ఎదిరించి కార్మిక వర్గానికి అండదండగా ఉన్నదన్నారు. 1970 మే 30న భారతదేశ కార్మిక వర్గానికి ఐక్యత పోరాటం అనే నినాదంతో సీఐటీయూ ఆవిర్భవించిందని అన్నారు. 54 ఏండ్లలో కేంద్రంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న పాలక వర్గాలపై చారిత్రాత్మక సమ్మె పోరాటాలు నిర్వహించి కార్మిక వర్గానికి మనోధైర్యాన్ని కల్పించి కార్మికుల హక్కుల సాధన కోసం దిక్సూచిగా సీఐటీయూ నిలిచిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినా ఎనిమిదేళ్ల కాలంలో స్వాతంత్రం పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు పాతరేసి ఈ దేశంలో బడా కార్పొరేట్ శక్తులు కార్మికుల శ్రమ శక్తిని యథేచ్ఛగా శ్రమదోపిడీ చేసేందుకు నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని విమర్శించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం భారత పాలక వర్గాలపై పెట్టుబడిదారులపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు తాండ్ర ఆనందం, బూడిద ప్రశాంత్, పట్టణ నాయకులు మల్లేష్ రాజ్, చిదిరాల ఉపేందర్, చిర్ర శ్రీనివాస్, బి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అధిక ధరలకు విత్తనాలు అమ్మితే

కఠిన చర్యలు : కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ

కావాలని కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో రైతులకు అధిక ధరలకు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 2024 వానాకాలం వ్యవసాయ సాగు అంశంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరించారు. రైతన్నల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా సబ్సిడీపై తక్కువ ధరలకు రైతులకు సరిపడా విత్తనాలను అందిస్తుందన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు 3,65,000 ప్యాకెట్లు అవసరమని గుర్తించి 1,91,395 ప్యాకెట్లు తెప్పించామన్నారు. వాటిలో 12 వేల ప్యాకెట్లు రైతులు కొనుగోలు చేయగా 1,79 395 ప్యాకెట్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వరి విత్తనాలు 63, 000 క్వింటాళ్లు అవసరమని వ్యవసాయ శాఖ గుర్తించగా 35 వేల క్వింటాళ్ల తెప్పించామన్నారు. ఇందులో వేయి క్వింటాలు అమ్ముడుపోగా 34వేల క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఆయా షాపులలో యూరియా 20234 మెట్రిక్ టన్నులు, డీఏపీ 1129 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 7523 మెట్రిక్ టన్నులు, ఎంఓపి 550 మెట్రిక్ టన్నులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతుల అవసరాలకు అనుకూలంగా విత్తనాలు, ఎరువులను తెప్పించి అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్యాకింగ్ లేని విడి విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, డీసీపీ సీతారాం, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి

నవతెలంగాణ-జనగామ

రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని జెకెఎస్ విత్తనాల షాపును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లను తెప్పించుకొని రోజు వారి విక్రయాలను పరిశీలించారు. విత్తనాల స్టాకు నిల్వలను రిజిస్టర్ ల వారీగా పరిశీలిం చారు. విక్రయ వివరాలు నమోదు చేస్తూ, ఏ రైతుకు విక్రయిస్తున్నారో వారి పేరు, చిరునామా, సెల్ నెంబరు వంటి పూర్తి వివరాలు ఎందుకు నమోదు చేయడం లేదని సంబంధిత షాప్ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా విత్తనాలు కొనుగోలు చేసిన రైతు పూర్తి వివరాలతో రిజిస్టర్ నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, విత్తనాలు ఎరువుల విక్రయాలలో రైతులు మోసపోకుండా రైతులకు అండగా నిలబడాలని తెలిపారు. అనంతరం పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులు ఎమ్మార్పీ ధరకే విత్తనాలు కొనుగోలు చేశామని తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.విత్తన లైసెన్స్ కలిగిన దుకాణాలలో లభించే అన్ని రకాల పత్తి విత్తనాలు ఒకే రకమైన దిగుబడినిస్తాయని, కేవలం ఒక రకమైన పత్తి విత్తనాలకే రైతులు మొగ్గు చూపరాదని అన్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్ వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జూన్ 3 నుంచి 'బడిబాట'

నవతెలంగాణ-లింగాలఘణపురం

జూన్ 3 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులతో బడిబాట కార్యక్రమాన్ని పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలవ్యాప్తంగా బడి బయట పిల్లలను, బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు.

పకడ్బందీగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూన్ 1 నుంచి అందుబాటులోకి గ్రూప్ -1 ప్రిలిమ్స్ హాల్ టికెట్‌లు

3 నుంచి 19 వరకు 'బడిబాట'

10లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ సీతారాంలతో కలిసి గురువారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పోలీసు పరేడ్ నిర్వహించాలని, బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మండలాల్లో, గ్రామాల్లో, మునిసిపల్, ఇతర కార్యాలయాల్లో ఉదయం 9 గంటలలోపు జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ప్లాస్టిక్ జెండాలను ఉపయోగించకూడదన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై ఆయన సమీక్షించి మాట్లాడారు. 563 గ్రూప్-1 పోస్టులకు గాను జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 3697 మంది అభ్యర్థులు 14 పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-1 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్‌లు 14, డిపార్ట్మెంటల్ అధికారులు 14, అబ్జర్వర్‌లు 14, ఫ్లయింగ్ స్క్వాడ్ లు నలుగురు, రూట్ అధికారులు ఐదుగురిని నియ మించినట్లు తెలిపారు. జూన్ 1న మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష హాల్ టికెట్‌లు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే కాల్ సెంటర్ నెంబర్ 9866011608లో సంప్రదించాలని కోరారు. అనంతరం ఐడీఓసీ పరిపాలన విభాగానికి సంబంధించి మాట్లాడారు. సమీకృత కలెక్టరేట్ లోని అన్ని శాఖల ప్రతి ఒక్క స్టాక్ వివరాలు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఇన్వెంటరీ మేనేజ్మెంట్‌లో భాగంగా ప్రతి ఒక్క ఫైల్ ను ఈ-ఆఫీస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం బడిబాట ఏర్పాట్లకు సంబంధిత సమీక్షలో మాట్లాడారు. జూన్ 12న పాఠశాలల పునర్ప్రారంభం కానున్నందున, జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, టెక్స్ట్ బుక్కులు, యూనిఫాంలు, తదితర వాటిని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో మహిళా సమాఖ్య లతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బడి బయట చిన్నారులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పాలన్నారు. జూన్ 10 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన ప నులను పూర్తిచేయాలని ఆదేశించారు.ఏదైనా సమస్య తలెత్తితే తమ దష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఘనపూర్(స్టేషన్) డీఎస్ వెంకన్న, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-మహాదేవపూర్

మంత్రి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించారు. గురువారం టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగామండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు హాజరై విజేతకు, రన్నర్ టీంలకు బహుమతులు అందజేశారు. మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో వారం రోజుల నుండి -కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి రూ.10,116 మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ అందజేశారు. రెండవ బహుమతి రూ.5116 కాకిరాల పవన్ శర్మ అందజేయడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో 10 టీం లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, సీనియర్ నాయకులు హైదర్, యూత్ అధ్యక్షులు నిట్టూరి నగేష్ బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ విజయవంతం చేసిన ఇనుముల సడువలి మంగాయి శ్రీనివాస్ ఇనుముల రాకేష్ దన్యవాదాలు తెలిపారు.



కమ్యూనిస్టులే దేశానికి ప్రత్యామ్నాయం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

నవతెలంగాణ-జఫర్ గడ్

కమ్యూనిస్టులే దేశానికి సరైన ప్రత్యామ్నాయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జనగామ జిల్లా పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా తరగతులలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అధ్యక్షత వహించగా తక్కళ్లపల్లి పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాల బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక దేశమైన భారత దేశంలో మత రాజకీయాలు, మతోన్మాద శక్తులు అంతరించిపోక తప్పదని అన్నారు. కేంద్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. దళితుల, గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ హయాంలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యము, గడిచిన లోక్ సభ ఎన్నికలలో దేశ ప్రజలు బీజేపీ కి సరైన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్, మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీ నిలిపివేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం మండల కేంద్రానికి సమీపంలో గోదావరి కరకట్టకు ప్రమాదం పొంచి ఉందని, ప్రజలకు ముంపు వాటిల్లే ప్రమాదం ఉన్న ఇసుక క్వారీని వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మాసనపల్లిలో ఉన్న ఇసుకక్వారీలను నాయకులతో కలసి ఆయన సందర్శించి మాట్లాడారు. ఇసుక క్వారీ కింద ఉన్న పట్టా భూములలో ఇసుకను తీసి రైతులకు అప్పగించాల్సి ఉందని, కానీ ఇసుక క్వారీ కాంట్రా క్టర్‌లు తాడిచెట్టు లోతు తీసి ఇసుక తీయడం వల్ల భూమి రాకుండా నీరు వస్తుందన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో వర్షాకాలంలో తీవ్ర ప్రమాదం ఉందన్నారు. మూడు ఫీట్ల లోతు ఇసుక తోడాలని, సీసీ కెమెరాలను ఏర్పా టు చేయాలని, భూమి వచ్చేలాగా చదును చేసి ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయన్నరు. కానీ, అందులో ఒకటి కూడా ఇక్కడ లేకపోవడం ఇసుక మాఫియాకు అద్దం పడుతుం దన్నారు. మైనింగ్, టీఎస్ఎండీసీ అధికారులు వత్తాసు పాడి క్వారీని నడిపిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్ తరాలకు కావాల్సిన కరకట్ట సైతం కొట్టుకపోయే విధంగా ప్రమాదక రమైన గోతులను గోదావరిలో వెలిశాయన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక క్వారీని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆయూబ్, ఖలీల్, వావిలాల ఎల్లయ్య, మడుగూరి ప్రసాద్, అశోక్, శ్రీను, ముక్కెర లాలయ్య, చెన్న రాంబాబు, రాంలాల్, తదితరులు పాల్గొన్నారు.

14మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతరకు వచ్చి మేడారం విఐపి పార్కింగ్, శివరాంసాగర్ చెరువు సమీపంలోని అడవి ప్రాంతంలో పేకాట ఆడుతున్న 14 మందిని తాడ్వాయి పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారం మేరకు స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న మమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ షకీల్, మహమ్మద్ జావిద్, రవి చందర్, గాడి సంజీవ, నాయని నర్సింగం, గాండ్ల సతీష్, పోషవేణి ఇజ్జగిరి, గుండం లక్ష్మీనా రాయణ, చల్ల సంపత్, అన్నాల వేణు, తోట సంతోష్, సయ్యద్ ఫరీద్, గుండెకు నగేష్ వరంగల్, మంచిర్యాల జిల్లా లకు చెందిన 14 మంది అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 2లక్షల5 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. రెండు కార్లు, 13 మొబైల్ ఫోన్స్ సీజ్ చేశారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యక్ర మాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద గురువారం సాయంత్రం ఎస్ఐ భవాని సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరియైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు.

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం(కేటీపీపీ) మొదటి దశ 500 మెగా వాట్ల ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి గురువారం నిలిచిపోయింది. బాయిలర్ ట్యూబ్‌లు లీకేజీ కావడంతో ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలిసింది. సాంకేతిక లోపాన్ని సరి చేసేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు.

'గుడి' నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట గ్రామ ఉత్తర ముఖ ఆంజ నేయ స్వామి గుడికి బిల్ల రఘునాద్ రెడ్డి తిప్పిరెడ్డి పద్మ- శంకర్ రెడ్డి 50,000 రూపాయలతో గ్రానెట్ చేయించగా హనుమాన్ గుడి ముందు రేకుల షెడ్ రూ.30,000తో రాజోజు నిర్మల -ఆనందం, రాజోజు చంద్రకళ-సాంబమూర్తి, రాజోజు రాధికా-రాజు దంపతులు నిర్మాణం చేసి అందించారని శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ తెలిపారు. వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెతి రవీందర్, వాలా నర్సింగరావు, దూలం శంకర్, ఆకుల దామోదర్, బెనికి రాజు గాజ రమేష్,పూజరి భాస్కర్, గంపల స్వామి, గందే శ్రీను, గడ్డం చందర్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు బంగారం కాజేసిన నిందితుడు అరెస్ట్

ఏఎస్పీ మహేష్ గీతె బాబాసాహెబ్



నిందితుడు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

బ్యాంకులో కుదవపడిన బంగారాన్ని కాజేసిన గోల్డ్ అప్రైసర్ సమ్మెట ప్రశాంత్ ను పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. గురువారం ఏటూరునాగారం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ మహేష్ గీతె బాబాసాహెబ్ ఆధ్వర్యంలో నిందితుడిఅరెస్టును చూపి వివరాలను వెల్లడించారు. ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేటలోని కెనరా బ్యాంక్‌లో గత వారం రోజుల క్రితం బ్యాంక్ లోని బంగారం మాయమైన సంఘటన వెలుగు చూసిందన్నారు. బ్యాంక్‌లో గోల్డ్ లోన్ కోసం వచ్చేవారి వద్ద బంగారాన్ని తూకం వేసి ఎంత వరకు డబ్బు ఇవ్వ వచ్చు అని నిర్ధారించే కెనరా బ్యాంక్ అప్రెసర్ ప్రశాంత్ ఖాతాదా రులు, బ్యాంక్ అధికారులను మోసం చేసి బంగారాన్ని తస్కరించాడు. బ్యాంకు అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. గురువారం ఏటూరునాగారంలోని ఎక్కెల క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అతడిని పట్టుకున్నారు. నిందితుడు ప్రశాంత్ రెండు సంవత్సరాలుగా మంగపేట మండలం రాజుపేట లోని కెనర బ్యాంకు గోల్డ్ అప్రైసర్‌గా పనిచేస్తూ, బ్యాంకు పక్కనే సాయి రామ్ జువేలర్స్ పేరుతో బంగారు నగల దుకాణం నడుపుతున్నాడు. మూడు నెలల నుంచి వినియోగదారులు బాంకులో లోనూ కొరకు పెట్టిన బంగారంను కాజేసి తన సొంత అవసరాలకు వాడుకున్నాడు. బంగారం షాప్ దగ్గరకు వచ్చే కస్టమర్లు నగల కొరకు బయానగా ఇచ్చే డబ్బులను స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఉపయోగిస్తూ ఉండేవాడు. ఈ సంవత్సరం మార్చి వరకు సుమారు రూ.70లక్షలు కస్టమర్ల వద్ద నుండి కాజేశాడు. నేలలు గడుస్తున్న వినియోగదారులకు బంగారం నగలు ఇవ్వక పోవడంతో వారు ఇచ్చిన డబ్బులకు బంగారం ఇవ్వాలని, లేదా డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో ఎలా గైనా డబ్బులను వినియోగదారులకు ఇవ్వాలనే ఉద్దేశంతో కెనారా బ్యాంకును టార్గెట్‌గా చేసుకున్నాడు. విని యోగదారులు బ్యాంకులో కుదవపెట్టి డబ్బు తీసుకునేందుకు ఇచ్చిన బంగారాన్ని క్రమ క్రమంగా కాజేయడం మొదలు పెట్టాడు. మార్చి నెల నుంచి బ్యాంకులో బంగారం లోన్ కోసం వస్తున్న బంగారం శుద్ధతని పరీక్షించేందుకు అతడి దగ్గరకు వచ్చిన బంగారాన్ని పరీక్షిస్తున్నట్లు కస్టమర్‌ను నమ్మించి బంగారం స్థానంలో నకిలీ బంగారం ప్యాకెట్‌ను ఉంచి అసలు బంగారం ప్యాకెట్‌ను కాజేసేవాడు. మూడు నెలల నుంచి బ్యాంకు లో 24 మంది కస్టమర్లకు చెందిన బంగారం ను ఇదే తరహాలో కాజేశాడు. వినియోగదారులు ఒత్తిడి తెచ్చేసరికి బంగారంతో వచ్చిన డబ్బులను స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నట్లు నమ్మించేవాడు. నిందితుడిని అదుపులోకి తీసుకొని పూర్తి వివరాలు సేకరించి అతని వద్ద నుండి రూ.2,82,000 లక్షలు విలువ చేసే 47 గ్రాముల బంగారం, రూ. 2లక్షల 19వేల విలువైన 2.190 కిలోల వెండి, రూ. 2.51లక్షల నగదు, మారుతి సుజికి కారు, 8 మొబైల్స్, గూగుల్ పిక్సెల్ మొబైల్‌లను స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్‌కు తరలించా మని ఏఎస్పీ వెల్లడింఆచరు. ఈ కేసును చేదించి ఏటూరు నాగారం సీఐ రాజు, మంగపేట ఎస్సై రవి, ములుగు సీసీ సిబ్బందిని అభినందించారు.

లైసెన్స్‌డ్ డీలర్ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

వ్యవసాయ విస్తరణ అధికారి పోలు ప్రవీణ్



నవతెలంగాణ -కోల్ బెల్ట్

వానాకాలం పంటలకు గాను రైతులు విత్తనాలను గ్రామం, మండలం ,జిల్లాలో ఎక్కడైనా అధీకత డీలర్ వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా దీక్షకుంట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పోలు ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పం బాపూర్ రైతులతో ఆయన మాట్లాడుతూ వానాకాలం పంటలు, విత్తనాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిం చారు. విత్తనాల కొనుగోలు సమయంలో రశీదు తప్పకుం డా తీసుకోవాలని, పంట కాలం ముగిసే వరకు రశీదు భద్రపరచుకోవాలని అన్నారు. రశీదు పై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేటు ఉండేలా చూసుకోవాలని, విత్తన ప్యాకెట్ తయారైన తేదీ, కాల పరిమితి తెలిపే తేదీ సరిచూసుకోవాలని సూచించారు. ఎవరైనా, ఎక్కడైనా విత్తనాలు ధరలు ఎక్కువ, తక్కువ ధరలకు అమ్మినా, పక్క జిల్లాలు, రాష్ట్రాల నుండి తెచ్చి నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మితే తమకు సమాచారం తెలపాలని రైతులకు పలు సూచనలు చేశారు.

మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జన్మదిన వేడుకలకు జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, చల్ల రేణుక, కొరిమిళ్ళ రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల మల్లేష్ గౌడ్, పైడిపల్లి రమేష్, సహదేవ్, లక్ష్మారెడ్డి, కెవి అశోక్, సమ్మయ్యమహిళా కాంగ్రెస్ నాయకురాళు మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలి

సీపీఐ (ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలో గత కొంతకాలంగా సెంట్రల్ లైటింగ్ లేక పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎం) మరిపెడ మండలం కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పట్టణం కేంద్రంలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లైటింగ్ కోసం వేల వేల ఖర్చు పెడుతున్న మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంటర్ లైటింగ్‌తో పాటు వీధిలైట్లను మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. లేనియెడల ప్రజల సహకారంతో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని వారికి ఆపదవేల అన్ని సహాయ సహకారాలు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు గురువారం మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి సాయి మల్లు గత ఎంపీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ గ్రూపు తగాదాల్లో ఇరువర్గాల ఘర్షణలు జరిగి గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది గ్రామానికి చేరుకొగా పరామర్శించి ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హనుమాన్ల రాజా రామ్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు పెదగాని సోమన్న గౌడ్, లింగాల వెంకటనారాయణ గౌడ్, మాజీ మండలాధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సోమిరెడ్డి, అచ్చిరెడ్డి వెంకన్న పాల్గొన్నారు.

కార్మిక వర్గ పోరాటాల్లో చాంపియన్ సీఐటీయూ

జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

ఘనంగా సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిన సీఐటీయూ 5 దశాబ్దాలుగా కార్మిక హక్కుల పరిరక్షణ, వేతనాల కోసం జరిగిన పోరాటాల్లో చాంపియన్ గా నిలిచిందని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సభలో ప్రసంగించారు. 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తాలో సీఐటీయూ ఆవిర్భావించిన నాటి నుండి నేటి వరకు జరిగిన 22 దేశ వ్యాప్త సమ్మెలను జయప్రదం చేయటంలో, కార్మిక వర్గాన్ని ఐక్య పరిచి ఐక్య పోరాటాలను నిర్వహించడంలో సిఐటియు దిక్సూచిలా పని చేసిందని వివరించారు. పాలక వర్గాలు కార్మిక హక్కులను కాలరాసే క్రమంలో హక్కుల పరిరక్షణ కోసం, వేతనాలు, ప్రయోజనాలు, పని పరిస్థితుల మెరుగుదల కోసం నికరంగా పోరాడిన సంఘం సిఐటియు మాత్రమేనని తెలిపారు. రైతాంగ, వ్యవసాయ కూలీలతో ఐక్యతను సాధించటంతో పాటు సమస్యలను పరిష్కరించాలని ప్రతి సంవత్సరం రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి ఐక్యతా దినోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు. హక్కులు, వేతనాలు వరకు మాత్రమే పరిమితం కాకుండా అన్ని రకాల దోపిడీని అంతమొందించటం సిఐటియు లక్ష్యమని ఆయన తెలిపారు. క కనీస వేతనాలు 26 వేలు అమలు చేయాలని, స్కీం వర్కర్లని కార్మికులుగా గుర్తించాలని పాలకులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి, జిల్లా నాయకులు తోట శ్రీనివాస్, బత్తుల వెంకన్న, హేమ, శ్రీనివాస్, సుధాకర్, జానీ, ఎస్ వెంకన్న, సారయ్య, రాములు, దుర్గయ్య, ప్రసాద్, రాజు, వీరస్వామి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.





హక్కులకై సుదీర్ఘ పోరాటాలు చేస్తాం

సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్

ఇనుగుర్తి : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కార్యదర్శి జల్లె జయరాజ్ సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సభను ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షుడు బోల్ల రాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ సిఐటియు 1970లో ఏర్పడిందని గుర్తు చేశారు. అతి కొద్ది మందితో ఏర్పడిన సిఐటియు దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో విస్తరించి కార్మికులు సమస్యల పైన కార్మికులు ఆర్థిక సమస్యల పైన పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కార్మిక చట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ సెలవులు, గ్రాడ్యుటీ , రిటైర్మెంట్ బెనిఫిట్స్, హక్కులకై సుదీర్ఘ పోరాటాలు చేస్తూ అన్ని రంగాల్లో విస్తరించిందన్నారు. రాష్ట్రవ్యాప్త రంగాల్లో గానీ అంగన్వాడి , ఆశ, మిడ్ డే మిల్స్, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, పంచాయతీ కార్మికులు ఇండిస్టీ కార్మికులు, ఉద్యోగ కార్మికులు , కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పైన అలుపు ఎరగని పోరాటాలు చేస్తోందన్నారు. కనీస వేతనాలు నెలకు రూ. 26000 అమలు చేయాలని, స్కీం వర్కర్లని కార్మికులుగా గుర్తించాలని, పాలకులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జునూరి యాకమ్మ, గుజ్జునూరి దేవేంద్ర, తమ్మడపల్లి సుగుణ, పప్పుల ఉమా, ఇసం పెల్లి సోమక్క, లింగాడపు దర్గయ్య, గుజ్జునూరి యాకయ్య, మంగళపల్లి వీరయ్య, గుజ్జునూరి ఎల్లమ్మ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోరాటం నినాదంతో 54 వసంతాలు పూర్తి

మండల కన్వీనర్ వల్లాల వెంకన్న

బయ్యారం : మండల కేంద్రంలో వేజెళ్ళ సైదులు రావు భవనంలో సిఐటియు 55 వ ఆవిర్భావం సందర్భంగా సిఐటియు మండల కమిటీ సభ్యురాలు ఆర్ మల్లికాంబ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ...ఐక్యత పోరాటం అన్న నినాదాన్ని ఐదు దశాబ్దాలు నుండి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నాలు చేస్తూ నిరంతరం కొనసాగిస్తూ దేశంలోని ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రారంభంలో సిఐటియు ఒంటరి పోరాటం కొనసాగించి, నేడు కార్మిక వర్గాన్ని కాపాడటం, ఐక్య ఉద్యమాలను అభివద్ధి చేయడంలోనూ, బలోపేతం చేయడంలోనూ మరియు కార్మిక వర్గం యొక్క హక్కులను, వేతనాలను ప్రయోజనాలను, పని పరిస్థితులు మెరుగుపరచడంలో సిఐటియు గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో ఆరు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు జరిగాయని, అదే విధంగా నయా ఉదారవాద విధానాలు, ప్రైవేటీకరణ, కాంట్రాక్టుకరణకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పోరాటాలు చేపట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య ఆర్. అప్పయ్య, రాము, రామ్ రెడ్డి, నన్నేసాహెబ్, వెంకన్న, శ్రీను, నాగయ్య, నవీన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక రాజ్యం ద్వారానే దేశ మనుగడ సాధ్యం

గార్ల : కార్మిక రాజ్యం ద్వారానే దేశ మనుగడ సాధ్యం అవుతుందని సిఐటియు మండల అధ్యక్షుడు అంబటి వీరాస్వామి అన్నారు. సిఐటియు కార్మిక సంఘం 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను స్థానిక మంగపతిరావు భవనంలో సిఐటియు అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సినియర్ నాయకులు అంబటి వీరాస్వామి జెండా ను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికుల ఐక్యం కోసం, వారి హక్కుల కోసం సిఐటియు అధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి వారి హక్కుల ను సాధించుకున్నారని అన్నారు కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం ఉద్యమాలు చేయడం పి ఎఫ్, ఈ ఎస్ ఐ,సెలవులు, గ్రాడ్యుటి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ హక్కుల కై సుదీర్ఘ పోరాటాలు చేస్తూ అన్ని రంగాలలో విస్తరించిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో నాయకులు,కార్మికులు ఎస్. నాగరాజు,ప్రవీణ్, బిక్షం,నవీన్, సర్వేశ్వర రావు,సంపత్, వేణు,ఎల్లయ్య, అంజయ్య, వెంకన్న, రమేష్, సాయి,మల్లేశం, కోటయ్య తదితరులు ఉన్నారు. సిఐటియు అవిర్భావ దినోత్సవం వేడుకలను తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ ముందు సిఐటియు జెండా ను స సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పి రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీడమర్తి దాస్,కార్మికులు నరేష్ తదితరులు ఉన్నారు.

కార్మిక హక్కుల కోసం పోరాడాలి...!

నవతెలంగాణ-మరిపెడ

సిఐటియు కార్మికుల పక్షాన నిలబడుతూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ సిఐటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద సిఐటియు ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కార్మిక జండాను కొండ ఉప్పలయ్య జండా ఎగరవేశారు. పని గంటలు తగ్గించాలని, దోపిడి విధానాన్ని అరికట్టాలని సిఐటియు ఉద్యోగ కార్మిక సంఘాల ఐక్యత కోసం కృషిచేసిందన్నారు. అలాంటి సిఐటియు సంఘం లో కింద పనిచేయడం చాలా గౌరవంగా ఉందని పేర్కొన్నారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు సంఘంలో వేలాదిగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమన్ని కి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండ వీరస్వామి అధ్యక్షత వహించగా, మండల ఉపాధ్యక్షులు బుషీపాక ముత్తయ్య, కార్యదర్శి పసుపులేటి యాదగిరి, సహాయ కార్యదర్శి సుంకరి వెంకన్న, మండల కమిటీ సభ్యులు బి లింగన్న, జిన్న నాగన్న, కే పరశు రాములు, బిక్ నాయక్, అనపర్తి ఉపేందర్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు ఫతేపూరపు అర్జయ్య, తదితరులు ఉన్నారు.



బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జూన్ మూడవ తేదీ నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ ఆదేశించారు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ లో గురువారం రోజున బడి బాట కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం లో జూన్ 3 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయుటకు సంబంధిత శాఖల అధికారులతో దిశ నిర్దేశం చేశారు. రానున్న విద్యా సంవత్సరం లో ఉన్న డ్రాప్ ఔట్స్ లేకుండా ప్రభుత్వ పాఠశాల లో బడి ఇడు పిల్లలని బడిలో చేర్పించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు సంబంధిత లైన్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు పెంచేలా ప్రతిపాదనలు తయారు చేసి బడి బాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళకారులు ఈ బడి బాట కార్యక్రమం లో పాల్గొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను పాటల రూపంలో విద్యార్థులకు అర్థం అయ్యే లా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, డి.డబ్ల్యు.ఓ వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎర్రయ్య ,డీఈఓ రామారావు, ఈడి ఎస్‌సి కార్పొరేషన్ బాలరాజు, బిసిసంక్షేమ అధికారి నరసింహస్వామి డిఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి రమేష్, కె.జి.బి.వి అధికారి విజయకుమారి,మెప్మా అధికారులు నళిని, అడిషనల్ డి ఆర్ డి ఓ జయశ్రీ, మునిసిపల్ డీఈ.ఉపేందర్ పాల్గొన్నారు.

పొగాకు వాడకం నుండి పిల్లలను రక్షించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి బాయి



నవతెలంగాణ మహబూబాబాద్

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంని ప్రతి సంవత్సరం మే 31న జరుపుకుంటామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానము లో మార్పుల చేయడం కోసం మరియు పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనం మరియు భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేయాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేశాయని పేర్కొన్నారు. ఒక దేశం పొగాకుకు సంబంధించిన ప్రస్తుత మరియు భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా ఈ రోజు ఒక ప్రత్యేకత గా ఉపయోగించబడుతుంది అన్నారు. పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని మరియు దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందన్నారు. ఈ దష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ "పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం". అని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

సబ్ సెంటర్లు తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడూరు 2 సబ్ సెంటర్ ను గురువారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఏ అంబరీష తనిఖీ చేశారు గత సంవత్సరం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చంద్రు గూడెం ప్రాంతానికి చెందిన బాలింత మృతిచెందగా ఎంక్వయిరీ చేశారు పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించారు అన్నీ ప్రతి గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు , జాతీయ కార్యక్రమములను సంబంధించిన వివరాలను అని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు , వచ్చే సీజన్ లో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ , అయోధ్య పురం వైద్యాధికారి యమున, పిహెచ్ఎన్ కోమల, హెచ్ ఈ ఓ లోక్య నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారుపెస్టిసైడ్స్ షాప్ లో ఆకస్మికంగా తనిఖీ

ఫెర్టిలైజర్ షాప్ లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ- మరిపెడ



పట్టణ కేంద్రంలోని స్థానిక సూర్య ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ షాపులో పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు. గురువారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి వీరా సింగ్, మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ హతి రామ్, ఎస్సై తెహెరా బాబా,లు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ మాట్లాడుతూ ఏ షాపులో కొనుగోలు చేసిన షాపు లో బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులను కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో నకిలీ విత్తనాలు ప్రమాదం పొంచి ఉందని వ్యాపారస్తులు రైతులు అప్రమత్తంగా ఉండాలని సిఐ హతిరాం రైతులకు వ్యాపార వర్గానికి సూచించారు. ఎలాంటి గుర్తింపు లేకుండా తెస్తున్న నకిలీ ప్యాకెట్లు ఉన్నట్లు అనుమానాలు వస్తే వెంటనే పోలీస్‌లకు సమాచార అందించాలని కోరారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

నవతెలంగాణ-మహబూబాబాద్

తాసిల్దార్‌కు రెవెన్యూ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఆలస్యం చేయకుండా త్వరగా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ కళాశాలలో, పాఠశాలలో చేరుతున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఆలస్యం అయితే సీట్లు పొందుటకు అవకాశం లేకుండా పోతుందని అన్నారు, తక్షణమే దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వెంటనే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులందరినీ ఏకం చేసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల్, ప్రణయ్, రామ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

వర్షాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు గురువారం మానుకోటలో బట్టు అంజయ్య భవన్లో నిర్వహించిన సమావేశంలో వెంకన్న మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం దశాబ్ది కాలంలో ఎరువులు, విత్తనాలు పురుగుమందులు 40% సబ్సిడీ ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు కార్పొరేట్ శక్తులను ఊడిగం చేసి వ్యవసాయ రంగాన్ని నాశనం చేశారని అన్నారు, ప్రభుత్వాలు సబ్సిడీలను రద్దుచేసి వ్యవసాయాన్ని నుంచి దూరం చేసిందని మరోవైపు కిందటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు సర్వరోగ నివారిలా చూపిస్తూ దగా చేసిందని వారన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని అలాగే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి ధాన్యంపై 500 బోనస్ ఇవ్వాలని రైతులు పండించిన పంటలపై గిట్టు గిట్టుబాటు గిట్టుబాటు ధరలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు అలాగే రైతులకు అవసర మైన పరికరాలను సబ్సిడీపై అందించాలని ఈ మధ్యకాలంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం కై జూన్ 1 నుండి పదో తారీకు వరకు మండల కేంద్రాలలో ముందు ధర్నా తహసిల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని జూన్ 10న జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించాలని వారు కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులో సక్రు కార్యవర్గ సభ్యులు ఉడుగుల .లింగన్న తోకల .వెంకన్న టి.సమ్మన్న చిర్ర. యాకన్న .ఎస్ ఉపేందర్ పాల్గొన్నారు.



గడువులోగా పాఠశాలల పనులు పూర్తి చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నవతెలంగాణ-పెద్దవంగర

ఇచ్చిన గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివద్ధి పనులు పూర్తి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. గురువారం మండలంలోని ఉప్పెరగూడెం ప్రాథమిక పాఠశాలను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి, జరుగుతున్న అభివద్ధి పనుల పురోగతిని డీఈవో పరిశీలించారు. నాణ్యతతో నిర్దిష్ట గడువు తేది జూన్ 5 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్ళలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. స్కూళ్ళలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదొడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కళాధర్, పాఠశాల హెచ్ఎం రాజేందర్, సీఆర్పీలు వేముల సంతోష్, ఏదునూరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత పుస్తకాలు సిద్ధం

తొర్రూరు : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. మండల కేంద్రానికి వచ్చిన ఉచిత పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజే యూనిఫామ్ అందించాలని ,యూని ఫామ్ స్టిచ్చింగ్ చేసే మహిళా సంఘాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మహంకాళి బుచ్చయ్య , ఎంఐఎస్ కోఆర్డినేటర్ వరలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ వెల్తూరి మల్లేశం, కల్పన, రాధిక పాల్గొన్నారు.



ఏకరూప దుస్తులు జూన్ 5 లోగ అందివ్వాలి

కేసముద్రం రూరల్: మండల విద్యా వనరుల కేంద్రంను జిల్లా విద్యాశాఖాధికారి రామారావు సందర్శించి పాఠశాల విద్యార్థుల యొక్క ఏకరూప దుస్తువుల క్లాత్ టైలర్లకు పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు సంబంధించిన పంపిణీ వివరాలు మండల ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ షేక్ ఖాదర్ ను అడిగి తెలుసుకున్నారు. జూన్ ఐదవ న విద్యార్థులకు ఏకరూప దుస్తువులు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, ఐకెపి సీసీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

విత్తన కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-బయ్యారం

విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏడిఏ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..రైతులు విత్తనాలు కొనుగోలు పై జాగ్రత్తలు పాటించాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికత డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. అదే విధంగా బీజీ - 3 పేరుతో చలామణి అవుతున్న హెచ్ టి పత్తి విత్తనాలను జిఈపిసి అనుమతి లేనందున ఈ రకమైన విత్తనాన్ని కొనుగోలు చేయకూడదని అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి బి. రాంజీ మాట్లాడుతూ.. ఆయిల్ ఫాం సాగు ప్రాముఖ్యత మరియు ప్రోత్సహకాలని వివరించి రైతులు సాగు చేసుకునే దిశగా సూచించారు. పచ్చిరొట్టె వలన కలిగే లాభాలు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ పూజిత, గౌరారం గ్రామ రైతులు పాల్గొన్నారు.



మండలంలోని చర్లపల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి. సురేష్ విత్తన కొనుగోలులో రైతులు పాటించవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్లపల్లి రైతులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు శుభ్రం చేశారు

'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ దంతాలపల్లి

మండల కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం అనే వార్త నవతెలంగాణలో గురువారం వచ్చిన వార్తకి అధికారులు స్పందించి మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ సమీపంలో పారిశుద్ధ్యని శుభ్రపరిచారు. ఇలానే మండలంలోని ఆయా గ్రామాల్లో కూడా పరిశుద్ధాన్ని శుభ్రపరచాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

తండాలో తాగునీటికి కష్టాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని చెరువు కొమ్ము తండాలో త్రాగునీటి కష్టాలు నెలకొన్నాయి .వివరాల్లోకి వెళితే కేసముద్రం మండలం నారాయణపురం గ్రామపంచాయతీ పరిధి చెరువుకొమ్ము తండాలో తండావాసులకు త్రాగునీటికి అనేక కష్టాలు పడుతున్నారు. మూడు నెలల నుండి పలుమార్లు పంచాయతీ కార్యదర్శి అధికారులకు చెప్పినా కూడా ఫలితం శూన్యంగా మారిందని సర్పంచ్ ల పదవీకాలం పూర్తయిన తర్వాత గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ను కేటాయించారు కానీ పేరుకే స్పెషల్ ఆఫీసర్ కంటికి కనిపించని వైనం గా మారింది. ఈ మేరకు తక్షణమే స్పందించి వెంటనే సోలార్ పంపు రిపేరు,ట్యాంక్ మరమ్మత్తు చేయించి త్రాగునీటి దాహార్తిని తీర్చాలని తండావాసులు గురువారం ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. నాడు ఆదర్శ గ్రామంగా పేరు ప్రఖ్యాతలుగాంచిన గ్రామం నేడు సమస్యలకే నిలయమై పారిశుధ్య పనులు చేపట్టగా పోవడం దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ మేరకు తండావాసులు అధికారి పనితీరు బాగాలేదని సరైన రీతిలో స్పందించకపోవడం లేదని ఇప్పటికైనా ఉన్నత పై అధికారులు స్పందించి సమస్యను గుర్తించాలని ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు.

అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



రైతులకు అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న ప్రయివేట్ విత్తనాల కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు.రైతులకు సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటి పిలుపు లో భాగంగా ఏఐకేఎంఎస్ అధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు రైతులతో కలిసి అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ లోపల రైతుల రుణాలు మాఫి చేస్తామనడం సరైనది కాదని జూన్ లోపే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు మాఫి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సన్న వడ్లకు అందిస్తున్న 500 రూపాయల బోనస్ ను దొడ్డు రకం వడ్లకు కూడా వర్తింప చేయాలని,వ్యవసాయ సీజన్ సమీపిస్తుండటంతో రైతుల కు బ్యాంకు రుణాలు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. సమగ్ర పంటల భీమా పథకాన్ని రూపొందించి తక్షణమే అమలు చేయాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రవీందర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో గౌని మల్లేష్,చంద్రయ్య,గౌని భద్రయ్య,శంకర్, బాబు సింగ్,భాస్కర్, వెంకన్న,రవి తదితరులు ఉన్నారు.

డంపింగ్ యార్డ్ ను సందర్శించిన అధికారులు

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో కూన్య తండా దగ్గర నెలకొల్పిన డంపింగ్ యార్డ్‌ను అధికారులు సందర్శించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి ఆధ్వర్యంలో తహసిల్దార్ సైదులు సందర్శించారు. మార్కెట్ యార్డ్ పై విమర్శలు వస్తున్న సందర్భంలో వారి సందర్శనకు ప్రాధాన్యత సంతరించుకుంది. తాహాసిల్దార్ ఆధ్వర్యంలో భూసేకరణ చేపట్టి త్వరలో మార్కెట్ యార్డ్ ను ఇక్కడి నుండి తరలించాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

సీఐటీయూ ఆవిర్భావం చారిత్రక అవసరఘట్టం

• జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

సీఐటీయూ ఆవిర్భావం చారిత్రక అవసరఘట్టమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ అన్నారు. గురువారం సీఐటీయూ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో మెట్టుకొండ లక్ష్మి జెండా ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశానికి బందు సాయిలు అధ్యక్షత వహించగా రమేష్ హాజరై మాట్లాడారు. 1970 మే 30న సీఐటీయూ ఆవిర్భావం నుంచి నేటి వరకు 54 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. జాతీయ కార్మిక ఉద్యమ నేతలు బి టి రణదివే, పి రామ్మూర్తి తొలి అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు. నాటి ముఖ్యమంత్రి జ్యోతిబసు ఉపాధ్యక్షులుగా ఉండి ఐక్యత పోరాటం నినాదంతో సీఐటీయూను దేశవ్యాప్త కార్మిక సంఘంగా స్థాపించి ముందుకు నడిపారన్నారు. రాష్ట్రంలోని కార్మిక వర్గాన్ని మరింత చైతన్యం చేయాల్సి ఉన్నదన్నారు. నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల పేరిట దాడ, పెట్టుబడుల సేకరణ పేరిట పనుల తగ్గింపు, నిబంధనల సడలింపు కార్మిక చట్టాలను సరళం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం లాంటివి బీజేపీ పాలనలో జరుగుతున్నాయని అన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వంలో 2021 నాటికి కార్పోరేటీకరణ దూకుడుగా కొనసాగిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్లుగా మార్చారని, 29 కేంద్ర చట్టాలను రద్దు చేసి కార్మిక హక్కులను కాలరాస్తోందన్నారు. కార్మిక ఐక్యత దెబ్బతీయడానికి, కులమతాల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. కార్మికులందరూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్, సీనియర్ నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి వంగాల విజయలక్ష్మి, ఎస్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి శేఖర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.



ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 55వ జన్మదిన వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేదలకు పండ్లు, పాలు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మల్కా ప్రకాష్‌రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, సంగ్గెం రమేష్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, మమత, నాయకులు రాజిరెడ్డి, గడ్డం క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివసాయికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దం బాపు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల చంద్రశేఖర్, రామగుండం శ్రీనివాసచారి, మాజీ వార్డ్ మెంబర్లు కోడి ప్రవీణ్, ఇండ్ల సందీప్, రాజస్వామి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ మండలంలో...

మహదేవపూర్ మండలంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, ఎంపీపీ రాణిబాయి, డిస్టిక్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇర్షా ఎంపీటీసీ 2 అకుతోట సుధాకర్, సహకార బ్యాంకు చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు ఎజస్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శులు తిరుపతి, శంకర్, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ కుంభం పద్మ, సీనియర్ నాయకులు వామన్ రావు, యూత్ పట్టణ అధ్యక్షులు నహీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



సూరారం గ్రామంలో....

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.

కాళేశ్వరం దేవాలయంలో ప్రత్యేక పూజలు

మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాబా, సీనియర్ నాయకులు మాచర్ల సారయ్య, సుంకర సీతయ్య షకీల్, పెండల సంతోష్, హైదర్ కోండ్ర రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అన్నారం పలుగుల, మద్దులపల్లి, సెంటర్‌పెల్లి, నాగపెల్లి, మెట్టుపల్లి కొదురుపల్లి తదితర గ్రామాలలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.



పదవీ విరమణ సహజం : ఎంపీడీఓ

నవతెలంగాణ-మంగపేట

ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ బల్ల భద్రయ్య గురువారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణప్రసాద్ భద్రయ్య దంపతులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2013లో మంగపేట ఎంపీడీవో కార్యాలయంలో విధుల్లో చేరి 2024 వరకు భద్రయ్య అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భైరి వీర స్వామి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది. ఆలేటి సుదర్శన్, రమేష్, సఫీయ సుల్తానా, చంద్రయ్య పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

• కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో విత్తనాల కొరత, నకిలీ విత్తనాలపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే ఈసారి పది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనుండడంతో పది రోజుల ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో గత సంవత్సరం లక్షా11వేల ఎకరాల్లో వరి సాగు అయిందని, ఈ సంవత్సరం లక్ష5 వేల ఎకరాల్లో వరి, 18 వేల ఎకరాల్లో మిరప, లక్ష ఎకరాల్లో పత్తి పంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని అన్నారు. విత్తనాలకు ఎలాంటి కొరత లేదని, ఎవరైనా కావాలని కృత్రిమ విత్తనాల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు జిల్లాకు 43 వేల పత్తి విత్తనాల పాకెట్స్ వచ్చాయని, వాటిలో 3 వేల పాకెట్స్ విక్రయించారని, ఇంకా 40 వేల పాకెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనంగా 50 వేల పాకెట్స్ పంపిస్తున్నామని అన్నారు. వరి 35 వేల వరి విత్తనాలు సరఫరా కాగా ఇప్పటి వరకు 1300 క్వింటాళ్ల విక్రయించారని తెలిపారు. విత్తనాల కొనుగోలులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. దళారులను నమ్మి తక్కువ ధరకు వస్తుందని ఎటువంటి రసీదు బిల్లు లేని నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు. నకిలీ విత్తనాలు నియంత్రణకై ప్రభుత్వం రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, ఉద్యాన శాఖలతో టాస్క్ ఫోర్స్ కమిటీ వేసిందని తెలిపారు. కొనుగోలులో రైతులకు రసీదు ఇవ్వాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు, ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని 315 ఫర్టిలైజర్ షాప్‌ల యజమానులకు డీలర్లకు అవగాహన కల్పించినట్టు చెప్పారు. రాష్ట్రాన్ని సీడ్ క్యాపిటల్‌గా పిలుస్తారని రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు విత్తనాలు తరలిపోకుండా, ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి విత్తనాలు రాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జిల్లాలోని 45 క్లస్టర్లలో రైతు వేదికలలో విత్తనాలు కొనుగోళ్లు, అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ద్వారా 8.8 టన్నులు ఎలాంటి అనుమతులు లేని వరి విత్తనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని అన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని శివ సాయి బాబా ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణంలో కొనుగోలు అమ్మకాల రిజిస్టర్, విత్తనాల ప్యాకెట్లను, స్టాక్‌ను పరిశీలించి స్టాకు వివరాలు పెట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మకూడదని మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న విత్తనాలను బ్లాక్ చేసి అధిక ధరకు విక్రయించొద్దని సూచించారు. నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, గత సంవత్సరం గడువు తీరిన, సీల్ లేనివి, ప్రభుత్వ అనుమతులు లేని విత్తనాలను అమ్మకూడదని సూచించారు. కొనుగోలు, అమ్మకాలపై స్టాకు రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌భాస్కర్, ఉద్యాన అధికారి సంజీవరావు, ఏఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



హించారు. ఈ సందర్భంగా ఏఈఓలు మాట్లాడారు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన లైసెన్స్‌డ్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. బీజీ-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టి పత్తి విత్తనాలకు జీఈఏసి అనుమతి లేదని, వీటిని కొనడం, అమ్మడం సాగు చేయడం నేరమన్నారు. రైతులు విత్తనాలు కొనే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : ఎస్సై

గణపురం : మండలంలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మచ్చ సాంబమూర్తి, వ్యవసాయశాఖ అధికారి డి ఐలయ్య టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జె రమేష్ అన్నారు. గురువారం మండలంలోని చెల్పూరు, గొల్లపల్లి గణపురం గ్రామాల్లో ఎరువుల షాపులను తనిఖీలు చేశారు. రైతులు తప్పనిసరిగా విత్తన రసీదులు డీలర్స్ వద్ద తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు.



సీడ్ షాపులను ఏఓ, ఎస్సై తనిఖీ

చిట్యాల : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు సీడ్ షాప్‌లలో అగ్రికల్చర్ ఏవో శ్రీనివాస్ రెడ్డితో కలిసి స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ పలు సీడ్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ప్రతిరోజు స్టాకు బోర్డు కనబడేలా పెట్టాలని సూచించారు. షాపులలో అందుబాటులో ఉన్న అన్ని విత్తనాలు ఎంత క్వాంటిటీలో ఉన్నావో నమోదు పరచాలని చెప్పారు. ఎవరైనా అధిక రేటుకు విత్తనాలు అమ్మితే సమాచారం ఇవ్వాలన్నారు. ఏఈఓ రమణ కుమార్, హోమ్‌గార్డ్ ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ, పోలిస్‌శాఖల ఆధ్వర్యంలో గురువారం విత్తనాల దుకాణలను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు, రిజిస్టర్లు పరిశీలించారు. ఎస్సై పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మండల రైతులకు అవగాహన

మల్హర్‌రావు : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండలంలో వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం కాపురంపల్లి, తాడిచెర్ల గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వ



ఓట్ల లెక్కింపు నిష్పక్షపాతంగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జూన్ 4వ తేదీన జరగనున్న పార్లమెంటు ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిష్పక్షపాతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్లకు కౌంటింగ్ ప్రక్రియ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాల వారీగా ఓట్లు లెక్కింపు చేసేందుకు 18 రౌండ్లు ఉంటాయని, ఇందుకు 18 టేబుల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ పర్యవేక్షణకు ఒక మైక్రో అబ్జర్వ్‌ను నియమించినట్లు చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బంది 4వ తేదీన ఉదయం 6 గంటలకు వరంగల్ లోని కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. వరంగల్ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని నోటాతో కలిపి మొత్తం 43 కాలాలను జాగ్రత్తగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని పేర్కొన్నారు. ర్యాండమ్‌గా 5 వీవీ ప్యాట్స్ లెక్కింపు చేయడం జరుగుతుందని సూచించారు. వీవీ ప్యాట్ స్లిప్పులు కౌంటింగ్ చేసేందుకు ప్రత్యేకంగా లెక్కింపు బూత్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి రౌండ్ మైక్రో అబ్జర్వర్‌తో పాటు కౌంటింగ్ ఏజెంట్ సంతకాలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపు కేంద్రంలోకి సెల్‌ఫోన్స్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఆర్డీవో మంగీలాల్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం పంచాయతీరాజ్ ఇంజీనీరింగ్ అధికారులతో కలిసి మహాముత్తారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని పరిశీలించారు. అంతకుముందు మహా ముత్తారం మండలం కోనంపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో రూ.3.94లక్షలతో చేపట్టిన మరమ్మతులను, కొత్తముత్తారం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో రూ.3.84లక్షలతో చేపట్టిన పనులు, మహాముత్తారం గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో రూ.6.30 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ పనులను జూన్ 5 వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. ముందస్తుగా 25శాతం నిధులు మంజూరు చేశామని, చేపట్టిన పనులకు నిధులు సరిపోకుంటే ప్రతిపాదనలు పంపాలని, అదనపు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. పాఠశాలల పునర్ ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహాముత్తారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మిస్తున్న డాక్టర్ క్వాటర్స్‌ను సందర్శించి ఆగస్టు 15 లోపు భవన నిర్మాణం పూర్తి అవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం మహాముత్తారం రైతు వేదికలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, పనులు పూర్తి చేసే గడువును మండలంలోని ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, కాంట్రాక్టు పనులు చేపట్టిన వివోలతో సమీక్షించారు. పెండింగ్ పనులను పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి వారం రోజుల ముందే పూర్తి చేయాలని అన్నారు. మహాముత్తారం మండలంలో మొత్తం 30 పాఠశాలలకు గాను రూ.కోటి60లక్షల 70వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు రైతు వేదిక ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూలు యూనిఫామ్స్ ధరించిన చిన్నారులు జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ నరేష్, సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శేషగిరిరావు, ఏఈ రమేష్ బాబు పాల్గొన్నారు.



జాతర ఆదాయం రూ.11,62,774

నవతెలంగాణ-మంగపేట

మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 13 హుండీల ద్వారా రూ.11 లక్షల 62వేల774 జాతర ఆదాయంగా వచ్చిందని ఆలయ ఇన్‌చార్జి కార్య నిర్వహణ అధికారి శనిగల మహేష్ తెలిపారు. గురువారం హిమాచల క్షేత్రంపై ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మహబూబాద్ డివిజన్ పరిశీలకురాలు కవిత ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరిగిందని వెల్లడించారు. 27-03-2024 నుండి 29-05-2024 వరకు హుండీల ద్వారా యాత్రికులు సమర్పించిన కానుకలను లెక్కించగా నోట్ల ద్వారా రూ.11,31,920, నాణెముల ద్వారా రూ.30,854 ఆదాయం సమకూరిందని మహేష్ తెలిపారు. ఇందులో 10 రూపాయల, 5 రూపాయల అమెరికన్ డాలర్లతో పాటు రెండు మలేసియా రింగేట్స్ కూడా వచ్చాయని తెలిపారు. ఇవే కాక స్వామి వారి నేత్రాలు, కోర మీసాలు, తొట్టెలు వంటి మిశ్రమ వెండి, బంగారు ఆభరణాలను తిరిగి హుండీలో వేసినట్లు మహేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవాచార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, పవన్ కుమారాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ సీతారాములు, రికార్డు అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, శేషు, గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



మాతాశిశు మరణాలు జరగకుండా చూడాలి : డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో మాతాశిశు మరణాలు జరగకుండా చూడాలని డీఎంహెచ్ఓ అల్లం అప్పయ్య అన్నారు. గురువారం ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆస్పత్రిలో ప్రతి మంగళ, గురువారాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమం వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న సేవలు రోగుల ద్వారా ఆరా తీశారు. అనంతరం వైద్యులు సూపర్వైజర్లు సిబ్బందితో కలిసి సమావేశమై ఆయన మాట్లాడారు. కొత్తగా జనవరి 2024 నుండి నూతనంగా నిర్వహిస్తున్న బాలింతల ఆరోగ్య సంరక్షణ, శిశు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా మాతా శిశు మరణాలు రేటును తగ్గించాలని కమిషనర్ ఆదేశించినట్లు తెలిపారు. ప్రసవం అనంతరం తల్లీబిడ్డలను 45 రోజులు కనీసం 6 నుంచి 7 సార్లు సందర్శించి, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియజేస్తూ స్టేట్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ములుగు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక బాలింత మరణం సంభవించిందని రాబోయే రోజుల్లో ఇలాంటి మరణాలు జరగకుండా చొరవ తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మండల కేంద్రంలోని ఇద్దరు బాలింతల ఇంటికి వెళ్లి వారి రోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాళ్లకి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు సూచనలు చేసి మందులు అందజేశారు. ఆయన వెంట మాతా శిశు సంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ రిషిత, డాక్టర్ భవ్య, హెల్త్ ఎడ్యుకేటర్ భాస్కర్, పీహెచ్ఎన్ఓ శోభ, ఏఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య శోభ, కవిత, సంపూర్ణ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న డబ్బులు బాధితుడికి అందజేత

మానవత్వం చాటుకున్న 'శ్రీనివాస్'

నవతెలంగాణ - ములుగు

నిజాయితీ నువ్వెక్కడ అంటే నేను ఎప్పుడో సచ్చిపోయాను అన్నట్లుంటుంది ఈ రోజుల్లో పక్కన ఉన్నోన్ని ఎప్పుడు ముంచుదామని చూసే స్వార్థపరులే ఎక్కువగా ఉంటారు ఈ సమాజంలో,.. కానీ, దానికి విరుద్ధంగా ఓ వ్యాపారి నిజాయితీ బతికే ఉందని నిరూపించాడు. వివరాలలోకి వెళితే ములుగు మండలం పందుకుంట (భూపాల్ నగర్)కు చెందిన పత్తిపాక సాంబయ్య అనే సింగరేణి ఉద్యోగి ములుగులోని ఎస్బిఐ బ్యాంక్‌లో రూ.3,50,000 తీసుకొని ములుగు జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మి కిరాణం వద్దకు వెళ్లి సరుకులు తీసుకొని డబ్బుల కవరును అక్కడే మరిచి వెళ్ళిపోయాడు. అక్కడ ఉన్న కవరును కిరణా షాప్ యజమాని అడేపు శ్రీనివాస్ తీసి చూడగా అందులో డబ్బులు ఉన్నాయి. కొంత సమయం తర్వాత బాధితుడి వచ్చి అడుగగా అతడి వివరాలు అడిగి అందులో ఎంత ఉందో తెలుసుకొని అతడికి డబ్బులను అందించిన శ్రీనివాస్ మానవత్వాన్ని చాటుకున్నారు. అందుకు గాను బాధితుడు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు చెప్పాడు. ఈ విషయం చుట్టు ప్రక్కల వారికి తెలియడంతో శ్రీనివాస్ మంచితనాన్ని పలువురు ప్రశంసించారు.

గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయివాడకు చెందిన అయిలు కోమరమ్మ కుటుంబానికి గండ్రకోట సుధీర్ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గండ్రకోట సుధీర్ ఆదేశాల మేరకు గురువారం సేవా ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచి చేయూతనిచ్చారు. అనంతరం గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గండ్రకోట సుధీర్ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మెర్గు సంతోష్, ఎనగందుల శ్రవణ్, వెంకటేష్, రాజనాయక్ నరేష్ పాల్గొన్నారు.

జంగా సాయిరెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని మేడారం గ్రామపంచాయతీ రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగ సాయిరెడ్డి మృతి, బీఆర్ఎస్ కు తీరని లోటు అని గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకుడు జంగాసాయి రెడ్డి అంత్యక్రియలకు, పార్టీ శ్రేణులతో కలిసి హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జంగా సాయి రెడ్డి మృతి బాధాకరం అన్నారు. బీఆర్ఎస్‌లో ఎన్నో కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య, గోవిందరావుపేట జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, తాడ్వాయి మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద్రాతి రాజమౌళి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

అస్తవ్యస్తంగా రోడ్డు పనులు - పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని వడ్లకొండ గ్రామ శివారు నుంచి వర్ధన్నపేట మండలం నల్లబెల్లి వైపు నిర్వహిస్తున్న రోడ్డు పనులు సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ పనులను అస్త వ్యస్తంగా నిర్వహిస్తున్నాడు. రూ. 6 కోట్ల 65 లక్షల రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూ రయ్యాయి. 4.6 కిలోమీటర్ల దూరంలో కల్వర్టులు, బీటీ రోడ్డు, గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉంది. అయితే రోడ్డును ఇరుపక్కల నుంచి మట్టి తీసి వెడల్పు చేయాల్సి ఉండగా ఒకే వైపు నుంచి మట్టి తీసి రోడ్డు ను వెడల్పు చేయడంతో, మరో పక్క ఉన్న రైతులు తమ వ్యవసాయ భూమి పోతుందని ఆందోళన చెందుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే అటువైపు తర్వాత మట్టి తీసి వెడల్పు చేస్తామని సమాధానం ఇస్తున్నారని వాపోయారు. ఎవరికి చెప్పాలో అర్థం కాకుండా మారిందని, సంబంధిత అధికారులు సైట్ వద్ద లేకపోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని స్థానికులు, రైతులు ఆరోపిస్తున్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభ దశలోనే కాంట్రాక్టర్ ఇలా చేస్తున్నాడని, రోడ్డు పనులు పూర్తయ్యేసరికి తమ వ్యవసాయ భూములకు నష్టపరిచే విధంగా ఉన్నాడని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకొని, కాంట్రాక్టర్ పనులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

ఆర్ఎస్పీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే నాగరాజుకు లేదు



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై నోరు జారితే జాగ్రత్త అని వర్ధన్నపేట మండలం బీఆర్ఎస్ నాయకుడు మంద శ్యాం ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్? కార్యాలయంలో మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ఆధ్వర్యం లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై బీఆర్ఎస్ నాయకుడు మంద శ్యాం ఫైర్ అయ్యారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను వి మర్శించేస్థాయి ఎమ్మెల్యే నాగరాజు కు లేదని ఇంకో సారి నోరు జారితే నాగరాజుని గల్లీలో కూడా తిరుగ నీయమని హెచ్చరించారు. స్వేరోలు రౌడీషీటర్లు అన్న నాగరాజు డీసీపీగా పనిచేసిన కాలంలో ఎంత మంది స్వేరోల మీద రౌడీషీటర్లు ఓపెన్ చేశాడో లెక్కచెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వల్ల ఎంతోమంది బడుగు బలహీనవర్గాల బిడ్డలు బాగుపడ్డారని..ఎస్పై నుంచి సీపీ దాకా ఎదిగిన నాగరాజు వల్ల ఒక్కడైనా బాగుపడ్డడా..? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తుమ్మల బీఆర్ఎస్ నాయకులు యాకయ్య, సిలువేరు కుమారస్వామి, జన్ను రాములు,పిట్టల రాజు, కొండేటి శ్రీనివాస్, కంజర్ల రవి,మహేష్,ఎలికట్ట యాకయ్య, కొండేటి సుధాకర్,కొండేటి భాస్కర్,గబ్బిట బాబు,మరపెల్లి వంశీ,తాళ్ళపెల్లి వెంకటస్వామి,బొట్ల కార్తిక్, ప్రశాంత్, జీలకర్ర దివాకర్, శగ అరుణ్, మాదారపు విజయ్,మంద మహేష్,సంకినేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల అధ్యాపకుడికి పీహెచ్‌డి కేలోత్ గణేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధి 65వ డివిజన్ కోమటిపల్లి ప్రాంతం నిరుప్ నగర్ తండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజనవాసి కేలోతు గణేష్ ప్రతిష్ఠాత్మక ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) నుంచి పీహెచ్‌ఎ పొందారు. ఇఫ్లూ ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ జి. సువర్ణలక్ష్మి పర్యవేక్ష ణలో 'భాషా నైపుణ్యాల్లో వినికిడి నైపుణ్యాన్ని గిరిజన పిల్లలకు సులభంగా ఎలా బోధించాలి'అనే అంశంపై తాను సమ ర్పించిన పరిశోధన పత్రానికి పీహెచ్‌ఎ వచ్చిందని గణేష్ మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం మహాత్మా జ్యోతిరావు పులే గురుకుల పాఠశాల (బాలురు)లో ఆంగ్ల అధ్యాప కుడిగా పని చేస్తున్నారు.

డాక్టర్ మామిడాల ఇస్తారికి పేటెంట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



'అంత్రాక్వినోన్ ఆఫ్ రుమేక్స్ వేసికారియాస్ యాజ్ ఎ డై-పెప్టిడైల్ పెప్టిడేజ్ ఇన్హిబిటార్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను భారత ప్రభుత్వం పేటెంట్ కార్యాలయం డా ఇస్తారికి పేటెంట్ సర్టిఫికేట్ ను జారీచేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21 మార్చి 2022 లో ఈ అంశానికి సంబందించిన పేటెంట్ డాక్యుమెంట్ లను ఫైల్ చేయగా దీనికి సంబందించిన ఎవాల్యుయేషన్ పేటెంట్ కార్యాలయం ఎగ్జామినర్ తో మార్చి 26, 2024 న జరిగిందని దానికి సంతప్తి చెందిన పేటెంట్ కార్యాలయండాక్టర్, మామిడాల ఇస్తారి రిసెర్చ్ స్కాలర్ డాక్టర్, రాకేశ్ దావెల్ల ల పేరుమీద పేటెంట్ ను 29 మే 2024 న గ్రాంట్ చేసిందని తెలిపారు. ఈ అంశానికి సంబందించిన ఎన్.బీ.ఏ (భారత ప్రభుత్వ నేషనల్ బయోడైవర్సిటీ ఆథారిటీ) వారి అనుమతి కూడా 7 మార్చి 2024 న లభించిందని తెలిపారు. ఇప్పటికే డా ఇస్తారి వివిధ పరిశోధనా అంశాలపై ఐదు పేటెంట్ లను ఫైల్ చేశారు. వందకు పైగా పరిశోధనా పత్రాలను నేచర్ జర్నల్ తో పాటు వివిధ జర్నల్స్ లో ప్రచురించారు. పదకొండు మంది పరిశోధక విద్యార్థులు డా ఇస్తారి వద్ద పి.ఎచ్.డీ పూర్తి చేశారు. డాక్టర్ ఇస్తారి ని పలువురు అభినందించారు.

పర్వతగిరి : కార్మికుల జీవితాలకు భద్రత క ల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం 54వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడు కుంటూ, కార్మికవర్గ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని అన్నా రు. కార్మికులు, మున్సిపల్, పంచాయతీ, ఏపీఎండిసి, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు పోరాడే వేతనాలు పెంచుకున్నారన్నారు.ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా,అంగనవాడి, ఆశ, ఆని మేటర్స్ స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేంతవరకు, అసంఘటితరంగ కార్మికులైన , , కార్మికుల జీవితాలకు భద్రత కల్పించే వరకు అలుపెరగని పోరాటాలకు కార్మికవర్గం సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఒగ్గు యాకయ్య , పసునూరి మహేందర్ చెదల వెంకన్న వెంకట సాయిలు ఎల్లయ్య కొమరమ్మ ఒగ్గు సుగుణమ్మ సముద్రాల మైసయ్య కడియం యాక రాములు తదితరులు పాల్గొన్నారు.

ఓరుగల్లు రాజసానికి ప్రతీక కాకతీయ తోరణం

నవతెలంగాణ-రాయపర్తి

ఓరుగల్లు రాజసానికి ప్రతీక కాకతీయ కళాతోరణం అని ఘన చరిత్ర కలిగిన కాకతీయ తోరణాన్ని రాష్ట్ర రాజముద్ర నుండి తొలగిం చడం అనైతికమని బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ అ న్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రా ష్ట్ర రాజముద్రను అందులో ముఖ్యంగా కాకతీయ కళాతోరణాన్ని తొ లగించి కొత్త ముద్రను విడుదల చేయాలని చూస్తున్న ప్రయత్నాన్ని ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం కాకతీయ తోరణం అని వ్యాఖ్యానించారు. ప్రజా, విద్యార్థుల, నిరుద్యోగుల, రైతుల సమస్యలను పరిష్కరించడం మరిచి తెలంగాణ రాజముద్ర నుండి కాకతీయ కళాతోరణం తొలగించాలని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కుట్రను మానుకోవాలన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని హనుమకొండలో నాల్గవ డివిజన్లో మహిళలకు వివిధ కుట్టు శిక్షణ నైపుణ్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం రోజున 46వ డివిజన్ పరిధిలోని రాంపురం లోని గ్రామంలో టైలర్ సెంటర్ సిరి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పరికి సుధాకర్ అధ్యక్షత వహించగా 46వ డివిజన్ కార్పోరేటర్ సరోజన ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రికార్డ్స్ మెంబెర్ కుసుమ కవిత, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి, సిరి స్వచ్ఛంద సేవలు చాలా అభినందనీయంఅన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమారస్వామి, సంధ్య కుమార్, విజయలక్ష్మి తిరుమల, కవిత,రాధిక, సరోజన, శ్రీనివాస్, రమా స్నేహశీల, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : స్వేరోస్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వర్ధన్నపేటఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గాంధీభవన్లో మాట్లాడినమాటలనుతీవ్రంగాఖండిస్తున్న గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర స్వేరోస్ ప్రధాన కార్యదర్శి దారమల్ల ప్రకాష్ మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దిన వ్యక్తి అన్నారు. మీ మొక్క స్యాలభ్యం కోసం స్వేరోస్‌ను గుండాలు రౌడీలు అనడం సిగ్గు సిగ్గుచేటు అవుతుంది. తీవ్రంగా ఖండిస్తున్నాం. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిన్నటి రోజున న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడిని మాటలు వెనక్కి తీసుకోని క్షమాపాణ చెప్పులనీ అన్నారు లేని ఎడలా తీవ్రమైన ఉద్యమాలు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ఈసీ మెంబర్ మారపెల్ల మనోజ్, స్వేరోస్ హనంకొండ జిల్లా అధ్యక్షులు రమాకాంత్, ఎల్తుర్తి సాయికుమార్, పూర్ణ చంటి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల కార్మిక నాయకులు పాల్గొని మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కార్మిక సదస్సు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు బాలసముద్రంలో జరుగుతుంది కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కార్మికుల సమస్యలపై చర్చించి తీర్మానాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం పట్ల ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో కార్మిక అనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, పుల్ల శ్రీనివాస్, నాయకులు ఇంజాల మల్లేశం, రవీందర్ రెడ్డి, తేలు సారంగపాణి, కాస్వజు ప్రవీణ్ ,జన్ను సంజీవ, శ్రీధర్ రెడ్డి అరుణ్ కుమార్, కాటపురపు రాజు ,బిక్షపతి కష్ణ, ఎస్ రవి వివిధ సంఘాల కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే హక్కు బీజేపీ నాయకులకు లేదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ రాష్ట్ర దశాబ్ద ఉత్సవాలకు సోనియాగాంధీని ఆహ్వానించడానికి ప్రశ్నించే అర్హత బిజెపికి లేదని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి గురువారం పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడడానికి విశిష్ట కషిచేసిన సోనియాగాంధీని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుకు చేసే దశాబ్ది ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాగాంధీని ఆహ్వానించాలి అనే నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. దశాబ్ది ఉత్సవాల కార్యక్రమానికి వచ్చే అర్హత సోనియాగాంధీకి మాత్రమే ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు కారణమైన శ్రీమతి సోనియాగాంధీకి తెలంగాణ సమాజం, ఉద్యమకారులు ఎప్పటికైనా గౌరవిస్తారన్నారు.

కష్ట సుఖాలలో అండగా మోకుదెబ్బ

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల మండల కేంద్రంలో మతి చెందిన నన్నుమాస సాంబయ్య గౌడ్ కుటుంబాన్ని గురువారం మోకు దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ వత్తి కార్మికులకు మోకు దెబ్బ కష్ట సుఖాలలో ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, మంద యాకయ్య గౌడ్,శనిగరం మాజీ సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్, మచ్చిక సదా నందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులలో జన జాతర

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మైలారం గ్రామంలోని పెద్ద చెరువు లో ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూడికతీత పనులు చేస్తుండగా గురువారం నవతెలంగాణ క్లిక్ మన్పించింది. మైలారం గ్రామంలో 711 జాబ్ కార్డులు ఉండగా, 410 మంది రెగ్యులర్ గా ఉపాధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పనులు ముగియడంతో రైతులు, కూలీలు ఉపాధి హామీ పనికి గురువారం 386 మంది పాల్గొని చెరువుల పూడిక తీత పనులు చేస్తుండడంతో ఆ ప్రాంతం జన జాతరను తలపించింది. 400 మందికి పైగానే కూలి పనికి వచ్చే వారని, వంద దినాలు పూర్తి కావడంతో కూలీల సంఖ్య తగ్గినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ అరికిళ్ళ సుమన్ తెలిపారు.